


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 5 సంచిక: 10, పేజీలు - 08

సోమవారం, జూన్ 9, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

### అమెరికాలోకి అత్యంత ప్రమాదకర ఫంగస్ స్మగ్లింగ్

2లో..



### జెంటిల్‌మెన్‌కు ప్రతిరూపం బండారు దత్తాత్రేయ

2లో..



### పాస్ వర్డ్‌లు ఇక వద్దు

- యూజర్లకు గూగుల్ అలర్ట్

2లో..





## బీజేపీ స్కూల్, టీడీపీ కాలేజీ..

# రాహుల్ వద్ద జాబ్

### - మూడు ముక్కల్లో రేవంత్ ప్రస్థానం

- హైదరాబాద్ లో బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకావిష్కరణ - హాజరైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి
- ఎన్ని పదవులు వరించినా ప్రజలకు దూరం కాలేదన్న రేవంత్ - అందరినీ ఏకం చేసేందుకు దత్తన్న కార్యక్రమం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రజల కథే నా ఆత్మకథ పుస్తకాన్ని మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. ఈ ఉదయం హైదరాబాద్ శిల్పకళా వేదికలో అలయ్ బలయ్ ఫౌండేషన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. నాలుగు రాష్ట్రాల గవర్నర్లు జిష్ణు దేవ్ వర్మ (తెలంగాణ), సయ్యద్ అబ్దుల్ నజీర్ (ఏపీ), కంభంపాటి హరిబాబు (ఒడిశా), నల్లు ఇంద్రసేనారెడ్డి (త్రిపుర), ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి, తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్, శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్, కేంద్రమంత్రి జీ కిషన్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దీనికి హాజరయ్యారు. పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఇందులో పాల్గొన్నారు. పుస్తకావిష్కరణ అనంతరం తొలి కాపీని రేవంత్ రెడ్డికి అందజేశారు బండారు దత్తాత్రేయ. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. బండారు దత్తాత్రేయతో తనకు ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. దత్తాత్రేయను అజాత శత్రువు అని కొనియాడారు రేవంత్ రెడ్డి. కొత్తగా రాజకీయాల్లోకి ప్రవేశించే వారు దత్తన్న జీవనశైలిని చూసి ఎంతో నేర్చుకోవలసి ఉందని అన్నారు. ప్రతి సంవత్సరం ఆయన నిర్వహిస్తూ వచ్చిన అలయ్ బలయ్ కార్యక్రమం తెలంగాణ ఉద్యమానికి ఎంతో స్ఫూర్తినిచ్చిందని గుర్తుచేశారు. హైదరాబాద్ గౌలిగూడ గల్లీ నుంచి హర్యానా గవర్నర్ వరకు సుదీర్ఘమైన ప్రయాణంలో దత్తాత్రేయ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారని, ప్రజలతో సంబంధాలను ఏనాడూ కోల్పోలేదని రేవంత్ రెడ్డి చెప్పారు. ఆయనతో తనకు 40 సంవత్సరాల అనుబంధం ఉందని, కుటుంబంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. దత్తాత్రేయను గౌరవించని నాయకులు యావత్ తెలంగాణలోనే ఎవరూ లేరని, దత్తాత్రేయ ఇచ్చిన స్ఫూర్తి తమ ప్రజా ప్రభుత్వం తీసుకుంటోన్న నిర్ణయాల్లో స్పష్టంగా కనిపిస్తుంటుందని రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయంగా భిన్న మార్గంలో ప్రయాణం చేస్తున్నప్పటికీ వ్యక్తిగత సంబంధాల విషయంలో దాచిపెట్టాలన్న ప్రయత్నం చేయడం లేదని వ్యాఖ్యానించారు. దత్తాత్రేయను చూసి ఎంతో నేర్చుకోవాలని, ప్రజలతో సంబంధాలు కలిగి ఉండటంలో ఆయన అజాతశత్రువు

2లో..

## కేసీఆర్ ను కాపాడాల్సిన అవసరం నాకేంటి

- కాళేశ్వరం కమిషన్ విచారణపై ఈటల సంచలన వ్యాఖ్యలు
- కేబినెట్ లో చర్చించకుండా ప్రభుత్వంలో ఏమీ జరగదని వెల్లడి
- తుమ్మల నాగేశ్వర్ రావు వ్యాఖ్యలను తిప్పికొట్టిన ఈటల



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కాపాడాల్సిన అవసరం తనకు లేదని బీజేపీ నేత, తెలంగాణ మాజీ మంత్రి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరైన ఈటల, కేసీఆర్ ను రక్షించేందుకే వాస్తవాలను

2లో..

## 2026 ఎన్నికల్లో తమిళనాడులో

# చరిత్ర సృష్టిస్తాం

### - అమిత్ షా వ్యాఖ్యలు

**మధురై (ప్రశ్న న్యూస్)** 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం తథ్యం అని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. బెంగాల్ లోనూ ఎన్డీఏ కూటమి గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఏడాది దేశ రాజధాని ఢిల్లీలో విజయం సాధించామని వచ్చే ఏడాది తమిళనాడు టార్గెట్ అని అన్నారు. అదివారం అమిత్ షా తమిళనాడులోని మధురైలో పర్యటించారు. రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి బీజేపీ నేతలతో ఏర్పాటు చేసిన 'కార్యకర్త సమ్మేళన్'లో కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఏడాది తమిళనాడులో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కూటమి ఘన విజయం సాధిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. బీజేపీ తమను ఓడించలేదని డీఎంకే అధినేత స్టాలిన్

2లో..



## స్త్రీ జాతిని అవమానిస్తే

# ఉపేక్షించేది లేదు

### - అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామన్న చంద్రబాబు

- జర్నలిస్ట్ వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం, ఖండన
- మాజీ సీఎం జగన్ తీరుపై చంద్రబాబు అసంతృప్తి, విచారం
- మహిళల మనోభావాలు దెబ్బతీసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

**అమరావతి (ప్రశ్న న్యూస్)** అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని రాజధాని అమరావతి ప్రాంత మహిళలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంది. ఈ వ్యాఖ్యల ఉదంతంపై తాజాగా చంద్రబాబు స్పందించారు. రాజధాని అమరావతి, ఆ ప్రాంత మహిళలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను ఎటువంటి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, అత్యం కఠిన చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు. మీడియా ముసుగులో ఓ వికృత పోకడగా అభివర్ణించారు. ఆడబిడ్డలను గౌరవించే సంస్కృతి, స్త్రీమూర్తులను ఆరాధించే సమాజం మనదని చంద్రబాబు చెప్పారు. అదే మన సంప్రదాయమని

2లో..



## కొలువుదీరిన కొత్త మంత్రులు

### - రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం
### - ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ మంత్రివర్గ విస్తరణ ప్రక్రియ పూర్తయింది. కేబినెట్ లోకి ముగ్గురు నేతలకు అవకాశం లభించింది. వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి తెలంగాణ రాష్ట్ర మంత్రులుగా ప్రమాణం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ మొదట వివేక్ వెంకటస్వామితో ప్రమాణం చేయించగా, అనంతరం అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలతో ప్రమాణం చేయించారు. సీఎం రేవంత్ రెడ్డి కొత్త మంత్రులకు ఫ్లవర్ బొకే ఇచ్చి మంత్రివర్గంలోకి స్వాగతించారు. ప్రమాణ స్వీకారోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డి,

2లో..

## ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

# అంత్యక్రియలు పూర్తి

- జూబ్లీహిల్స్ శాసనసభ్యుడు మాగంటి గోపీనాథ్ కన్నుమూత
- గుండెపోటుతో ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి
- జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు
- హాజరైన కేటీఆర్, హరీశ్ రావు, పలువురు బీఆర్ఎస్ నాయకులు

2లో..



# ప్లీజ్ అర్థం చేసుకోండి

### - కాంగ్రెస్ లో బుజ్జగింపుల పర్వం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎప్పుడెప్పుడా అని అందరూ ఎదురు చూసిన తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ విస్తరణ జరిగిపోయింది. మంత్రివర్గ విస్తరణలో స్థానం దక్కుతుందని భావించిన చాలామంది నేతలకు మంత్రివర్గ విస్తరణలో స్థానం దక్కలేదు. రాష్ట్ర మంత్రులుగా ముగ్గురు శాసనసభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ రాజ్ భవన్ లో వివేక్ వెంకట స్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి చేత మంత్రులుగా ప్రమాణం చేయించారు. రాజ్ భవన్ - చారిత్రక దర్బార్ హాల్ లో ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డిజిపి డా.జితేందర్, ఎంఐఎం శాసన సభా పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ, పలువురు పార్లమెంటు, శాసనసభ్యులు వీరి ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు.



2లో..

## మాకు సంబంధం లేదని ఆ చానెల్ తప్పించుకోలేదు

- సాక్షి టీవీ చానల్లో అమరావతి మహిళలపై వ్యాఖ్యలు
- ఖండించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- జర్నలిస్టు ముసుగులో వ్యాఖ్యలు చేశారంటూ ఆగ్రహం
- ఆ వ్యాఖ్యల వెనుక వ్యవస్థీకృత కుట్ర దాగి ఉందని ఆరోపణ

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిపై ఒక టెలివిజన్ ఛానెల్‌లో విశ్లేషకుడి ముసుగులో ఒక వ్యక్తి చేసిన తీవ్ర వ్యాఖ్యల వెనుక వ్యవస్థీకృత కుట్ర ఉందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు అమరావతి ప్రాంత మహిళలను,

2లో..



## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

### - హైదరాబాద్‌కు చేరుకున్న ప్రభాకర్ రావు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఏ1, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఎట్టకేలకు హైదరాబాద్‌కు చేరుకున్నారు. అమెరికా నుంచి ఆదివారం సాయంత్రం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. జూన్ 9న సిట్ ఎదుట విచారణకు హాజరయ్యే అవకాశం సైతం ఉంది. లుకౌట్ నోటీసులు ఉండటంతో విచారణ అధికారులకు సమాచారం అదింది. క్లియరెన్స్ రావడంతో ఇమ్మిగ్రేషన్ ప్రాసెస్ చేశారు. 15 నెలల తర్వాత స్వదేశానికి తిరిగొచ్చారు ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు. అమెరికా నుంచి రావడానికి



2లో..

## నేను కూడా ఓ ఆహ్వానితుడ్ని.. అంతే!

### - తొక్కిసలాట అంశంపై సీఎం సిద్ధరామయ్య

**బెంగళూరు (ప్రశ్న న్యూస్)** గత వారం బెంగళూరులో జరిగిన తొక్కిసలాట ఘటనపై తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఈ అంశంపై తాజాగా స్పందించారు. ఆ కార్యక్రమానికి తనను ఆహ్వానించారని, గవర్నర్ కూడా హాజరవుతున్నారని చెప్పడం వల్లే తాను వెళ్లానని తెలిపారు. ఓ ఆహ్వానితుడిగానే వెళ్లానని స్పష్టం చేశారు. మీడియాతో మాట్లాడుతూ, “కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం (కేఎస్‌సీఏ) కార్యదర్శి, కోశాధికారి వచ్చి నన్ను కార్యక్రమానికి ఆహ్వానించారు. మేం ఈ కార్యక్రమాన్ని నిర్వహించలేదు, కేఎస్‌సీఏనే నిర్వహించింది” అని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. “గవర్నర్ కూడా వస్తున్నారని వారు నాకు తెలిపారు, అందుకే నేను వెళ్లాను. నన్ను ఆహ్వానించిన తర్వాతే అక్కడికి వెళ్లానంతే తప్ప నాకు మరేమీ తెలియదు.



2లో..

## అమెరికాలోకి అత్యంత ప్రమాదకర ఫంగస్ స్మగ్లింగ్

**న్యూఢిల్లీ** కరోనా మహమ్మారి సృష్టించిన విలయం నుంచి ప్రపంచం ఇంకా పూర్తిగా కోలుకోకముందే, చైనా నుంచి మరో పెను ప్రమాదం పొంచి ఉందని అమెరికాకు చెందిన ప్రముఖ చైనా వ్యవహారాల నిపుణుడు గార్డన్ జి. చాంగ్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. అమెరికాలోకి అత్యంత ప్రమాదకరమైన ఫంగస్‌ను అక్రమంగా తరలించేందుకు ఇద్దరు చైనా శాస్త్రవేత్తలు యత్నించిన ఘటన నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. తక్షణమే చైనాతో అన్ని రకాల సంబంధాలు తెంచుకోకపోతే, కోవిడ్-19 కంటే దారుణమైన పరిణామాలను అమెరికా ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు.వివరాల్లోకి వెళితే, యున్కింగ్ జియాన్ (33), జున్యోంగ్ లియు (34) అనే ఇద్దరు చైనా శాస్త్రవేత్తలు 'ఫ్యూసారియం గ్రామినియారం' అనే విషపూరిత ఫంగస్‌ను అమెరికాలోకి స్మగ్లింగ్ చేసేందుకు కుట్ర పన్నారని అమెరికా న్యాయ విభాగం కేసు నమోదు చేసింది. ఈ ఫంగస్ గోధుమ, బార్లీ, మొక్కజొన్న, వరి వంటి పంటలపై 'హెడ్ బ్లైట్' అనే తీవ్ర వ్యాధిని కలుగజేస్తుంది. దీనిని 'వ్యవసాయ తీవ్రవాదానికి ఉపయోగపడే ఆయుధం'గా అధికారులు వర్గీకరించారు. ఈ ఫంగస్ వల్ల ఏటా బిలియన్ల డాలర్ల పంట నష్టం వాటిల్లడమే కాకుండా, మనుషులు, పశువులలో వాంతులు, కాలేయ సంబంధ వ్యాధులు, పునరుత్పత్తి సమస్యలు తలెత్తుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఈ ఘటనపై ఫాక్స్ న్యూస్‌తో మాట్లాడుతూ, గార్డన్ చాంగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. "ఇది అమెరికాపై చైనా చేస్తున్న యుద్ధ చర్యతో సమానం. మే 2019లోనే చైనా అధికారిక మీడియా 'పీపుల్స్ డైలీ' అమెరికాపై 'ప్రజాయుద్ధం' ప్రకటించింది. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ నిత్యం యుద్ధం గురించే మాట్లాడుతున్నారు, చైనా సమాజాన్ని యుద్ధానికి సిద్ధం చేస్తున్నారు" అని చాంగ్ ఆరోపించారు.గతంలో 2020లో అమెరికాలోని అన్ని రాష్ట్రాలకు చైనా నుంచి గుర్తుతెలియని విత్తనాలు వచ్చాయని, ఇప్పుడు టిము వంటి ఆన్‌లైన్ రిటైలర్ల ద్వారా కూడా ఇలాంటి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన గుర్తుచేశారు. "చైనాతో తక్షణమే సంబంధాలు తెంచుకోవాలి. లేకపోతే మనం కోవిడ్, ఫెంటానిల్‌తోనే కాదు, బహుశా అంతకంటే దారుణమైన దానితో దెబ్బతింటాం," అని 'చైనా ఈజ్ గోయింగ్ టు వార్' పుస్తక రచయిత అయిన చాంగ్ హెచ్చరించారు. ఆయన రెండు దశాబ్దాల పాటు చైనా, హాంగ్‌కాంగ్‌లలో నివసించి, అక్కడి పరిస్థితులను అధ్యయనం చేశారు. ఈ తాజా పరిణామం అమెరికా-చైనా సంబంధాలలో మరింత ఉద్రిక్తతకు దారితీసే అవకాశం ఉంది.

## జెంటిల్‌మెన్‌కు ప్రతిరూపం బండారు దత్తాత్రేయ

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హర్యానా గవర్నర్, సీనియర్ రాజకీయవేత్త బండారు దత్తాత్రేయ రచించిన 'ప్రజల కథే నా ఆత్మకథ' పుస్తకావిష్కరణ కార్యక్రమం నేడు హైదరాబాదులో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. దశాబ్దాల ప్రజాజీవితంలో దత్తాత్రేయ సాధించిన విజయాలు, ఆయన వ్యక్తిగత మైలురాళ్లు, సామాజిక సేవ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని ఈ పుస్తకం కళ్లకు కడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబు, బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తదితరులు పాల్గొన్నారు. బీజేపీ నేతలు చంద్రబాబుకు ఘనస్వాగతం పలికారు. కాంగ్రెస్ మంత్రులు కూడా చంద్రబాబుతో ఉత్సాహంగా మాట్లాడుతూ కనిపించారు. బండారు దత్తాత్రేయ ఆత్మకథ 'ప్రజల కథే నా ఆత్మకథ' తెలుగు ప్రతిని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, దత్తాత్రేయ నిబద్ధత, నిరాడంబరత, ప్రజా సంక్షేమం పట్ల ఆయనకున్న అంకితభావాన్ని ప్రశంసించారు. ఈ పుస్తకం భావి తరాల నాయకులకు మార్గదర్శకంగా నిలుస్తుందని, ఆయన జీవితంలోని ఒడిదొడుకులు, విజయాలు ఎంతో స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. సీనియర్ ప్రజా సేవకుల జీవితానుభవాలను గ్రంథస్థం చేయడం సమాజానికి ఎంతో అవసరమని, వారి కథనాలు మార్గదీపికలుగా ఉపయోగపడతాయని చంద్రబాబు అన్నారు.

# పాస్ వర్డ్‌లు ఇక వద్దు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఆన్‌లైన్ భద్రత విషయంలో పాతకాలపు పద్ధతులకు స్వస్తి పలకాల్సిన సమయం ఆసన్నమైందని టెక్ దిగ్గజం గూగుల్ గట్టిగా చెబుతోంది. ముఖ్యంగా, మనమందరం రోజూ వాడే జీమెయిల్ వంటి కీలక ఖాతాల రక్షణకు పాస్‌వర్డ్‌లు, టూ-ఫ్యాక్టర్ అథెంటికేషన్ (2ఎఫ్ఏ) వంటి వాటికి బదులుగా పాస్‌కీలు, 'సైన్ ఇన్ విత్ గూగుల్' వంటి సోషల్ సైన్-ఇన్‌లను వినియోగించడం అత్యంత ఉత్తమమని గూగుల్ తాజాగా స్పష్టం చేసింది.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) విస్తృతితో సైబర్ నేరగాళ్లు మరింత రెచ్చిపోతున్నారని, దీని ఫలితంగా 61 శాతం మంది ఈమెయిల్ యూజర్లు ఏదో ఒక రూపంలో దాడులకు గురవుతున్నారని గూగుల్ ఆందోళన వ్యక్తం చేసింది. "పాస్‌వర్డ్‌లను గుర్తుంచుకోవడం, వాటిని సురక్షితంగా నిర్వహించడం చాలా కష్టమైన పని" అని కంపెనీ పేర్కొంది. దీనివల్ల అవి సులభంగా ఫిషింగ్ దాడులకు లక్ష్యమవుతాయని, తరచూ జరిగే డేటా ఉల్లంఘనల ద్వారా బయటకు పొక్కుతాయని హెచ్చరించింది. అందుకే, "మీ ఖాతాను ఆటోమేటిక్‌గా సురక్షితంగా ఉంచే, మోసాల నుండి మిమ్మల్ని కాపాడే ఆధునిక సాధనాలను ఉపయోగించడం చాలా ముఖ్యం" అని గూగుల్ నొక్కి చెప్పింది.

### పాస్‌కీలతో పటిష్ట భద్రత

పాస్‌కీలు అనేవి మన స్మార్ట్‌ఫోన్ వంటి విశ్వసనీయ పరికరాల ద్వారా బయోమెట్రిక్ (వేలిముద్ర, ముఖ గుర్తింపు) లేదా పిన్/ప్యాటర్న్ లాక్ విధానాలతో పాస్‌వర్డ్‌ల అవసరం లేకుండా లాగిన్ అయ్యే వ్యవస్థ. ఇవి ఫిషింగ్ దాడులను అత్యంత సమర్థవంతంగా అడ్డుకోగలవని గూగుల్ భరోసా ఇస్తోంది. అంటే, ఇకపై క్లిష్టమైన పాస్‌వర్డ్‌లను గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం గానీ, వాటిని దొంగిలిస్తారన్న భయం గానీ ఉండదు.యువతరం ఇప్పటికే పాస్‌కీలు, సోషల్ సైన్-ఇన్‌ల వైపు మొగ్గుచూపుతుండగా, పాత తరం వారు ఇంకా సంప్రదాయ పద్ధతులనే అనుసరిస్తున్నారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో, మే 1న ప్రపంచ పాస్‌వర్డ్ దినోత్సవం సందర్భంగా కూడా, "మీరు మీ పాస్‌వర్డ్‌ను గుర్తుంచుకోవడానికి లేదా రీసెట్ చేయడానికి బదులు పాస్‌కీతో సురక్షితంగా సైన్ ఇన్ చేయవచ్చు" అని గూగుల్ తన అధికారిక ఎక్స్ (గతంలో ట్విట్టర్) ఖాతాలో ఉద్ఘాటించింది. ఇటీవలే ఇన్‌స్టాగ్రామ్ అధినేత ఆడమ్ మోసెరీ సైతం తాను ఒక సరికొత్త ఫిషింగ్ దాడి నుంచి తృటిలో తప్పించుకున్నట్లు వెల్లడించడం గూగుల్ హెచ్చరికలకు బలం చేకూరుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో, యూజర్లు తమ ఆన్‌లైన్ ఖాతాల భద్రతపై మరింత అప్రమత్తంగా ఉంటూ, పాస్‌కీల వంటి నూతన సాంకేతికతలను అందిపుచ్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

## బీజేపీ స్కూల్, టీడీపీ కాలేజీ..

# రాహుల్ వద్ద జాబ్

అని పేర్కొన్నారు. మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి జాతీయ రాజకీయాల్లో పదవుల్లో ఉన్నా లేకున్నా ఆయన గౌరవం ఎప్పుడూ తగ్గలేదని, అలాగే దత్తాత్రేయను కూడా అదే తీరుగా గౌరవిస్తారని చెప్పారు. బీజేపీ నాయకుడిగా కన్నా దత్తాత్రేయను ఓ మర్యాద కలిగిన నాయకుడిగా అందరూ గౌరవిస్తారని రేవంత్ రెడ్డి అన్నారు. జంట నగరాల ప్రజలకు ఏ బాధ ఉన్న వినడానికి ఇద్దరు నాయకుల పేర్లు వినిపిస్తాయిని, ఆ ఇద్దరు- ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే పీ జనార్ధన్ రెడ్డి, బండారు దత్తాత్రేయ అని గుర్తు చేశారు.జంట నగరాలకు చెందిన నాయకులు పార్టీలకు అతీతంగా ఆ ఇద్దరి నేతలను ప్రజా జీవితాన్ని గమనించాలని, వారి నడవడికను తెలుసుకోవాలని రేవంత్ రెడ్డి సూచించారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ ప్రజలతో సత్సంబంధాలను కోల్పోకుండా పార్టీలకు అతీతంగా న్యాయం చేశారని అన్నారు.దత్తాత్రేయతో పాటు కేంద్రమంత్రి జీ కిషన్ రెడ్డితోనూ తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా కిషన్ రెడ్డిని అప్పుడప్పుడు ప్రశ్నిస్తూనే వారితో ఉన్న సాన్నిహిత్యంతో తెలంగాణను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని చెప్పారు. తాను బీజేపీ స్కూల్ లో, టీడీపీ కాలేజీలో చదువుకున్నానని, ఇప్పుడు రాహుల్ గాంధీ వద్ద ఉద్యోగం చేస్తున్నానని వ్యాఖ్యానించారు రేవంత్ రెడ్డి.

## కేసీఆర్ ను కాపాడాల్సిన అవసరం నాకేంటి

దాచిపెట్టారన్న ఆరోపణలపై మాజీ మంత్రి స్పందించారు. ఆదివారం ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినపుడు ఆర్థిక మంత్రిగా ఉన్నానని, ఆ సమయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, వాటిలో తన పాత్రను కమిషన్ ముందు వెల్లడించినట్లు చెప్పారు. ఈ విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే కాంగ్రెస్ నేతలు ఇలాంటి కామెంట్స్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మంత్రివర్గ ఉప సంఘం లేకుండా కాళేశ్వరం ప్రాజెక్టే లేదని తెలిపారు. కాళేశ్వరంలోని అనేక ప్రాజెక్టుల రీడిజైనింగ్ను కేబినెట్ సబ్ కమిటీ సూచించింది. త్వరలోనే అన్ని జీవోలు, సబ్ కమిటీ నిర్ణయాలు, సూచనలు బయటపెడతా అని చెప్పారు.కాళేశ్వరం ప్రాజెక్టు అంశం అసలు కేబినెట్ ముందుకే రాలేదంటూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలను ఈటల రాజేందర్ కొట్టిపారేశారు. కేబినెట్లో చర్చించకుండా ప్రభుత్వంలో ఏదీ జరగదని గుర్తుచేశారు. అలాంటిది కాళేశ్వరం ప్రాజెక్టుపై కేబినెట్ చర్చించలేదనడం సరికాదని అన్నారు. ప్రాజెక్టు విషయంలో తీసుకున్న ప్రతీ నిర్ణయంపై కేసీఆర్ అందరితో సంతకాలు తీసుకున్నారని చెప్పారు. ఈ విషయం అప్పటి మంత్రులు తుమ్మల, జూపల్లి, కడియం శ్రీహరిలకు కూడా తెలుసని అన్నారు. కాంగ్రెస్ నేతలకు దమ్ముంటే ఈ కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు.

## 2026 ఎన్నికల్లో తమిళనాడులో

# చరిత్ర సృష్టిస్తాం

భ్రమలో ఉన్నారని ఆయన్ను ప్రజలే ఇంటికి పంపుతారని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ- ఏఐడీఎంకే కూటమి ఘన విజయం సాధిస్తుందన్న నమ్మకం తనకు ఉందన్నారు. ఈ ఏడాది ఢిల్లీలో విజయం సాధించామని అలాగే వచ్చే ఏడాది తమిళనాడు, బెంగాల్ లో కాషాయం జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ద'కార్యకర్త సమ్మేళన్'కు ముందు తమిళనాడులోని బీజేపీ నేతలతో అమిత్ షా కీలక సమావేశం నిర్వహించారు. అంతేకాక మధురైలోని మీనాక్షి ఆలయంలో అమిత్‌షా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధురైలో నిర్వహించిన కార్యకర్త సమ్మేళన్ కార్యక్రమంలో అమిత్ షా ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. స్టాలిన్ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు బీజేపీ కార్యకర్తలు కంకణం కట్టుకోవాలన్నారు. ఈ మేరకు రాష్ట్ర బీజేపీ శ్రేణులకు అమిత్ షా పిలుపునిచ్చారు. గత ఎన్నికల సమయంలో స్టాలిన్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఇచ్చిన హామీల్లో ఎన్నింటిని నెరవేర్చారో చెప్పాలని సీఎం స్టాలిన్ పై ప్రశ్నలు సంధించారు. గత పదేళ్లలో తమిళనాడుకు మేదీ ప్రభుత్వం రూ.6.80 లక్షల కోట్లు ఇచ్చిందనీ అయినా రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఏం చేసిందని సీఎం స్టాలిన్ అడుగుతున్నారని మండిపడ్డారు.ఈ మేరకు 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం తథ్యం అని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు.

## స్త్రీ జాతిని అవమానిస్తే ఉపేక్షించేది లేదు

గుర్తు చేశారు. మహిళలను గౌరవించుకోవడమే మన భారతీయ జీవన విధానమని వ్యాఖ్యానించారు. ముఖ్యంగా మన తెలుగు ప్రజల విషయానికి వస్తే ఆడబిడ్డను, అమ్మను ఎంతో ఆదరణతో చూస్తామని చెప్పారు. అలాంటి మన రాష్ట్రంలో రాజకీయ కక్షతో, మీడియా విశ్లేషణల పేరుతో నిస్సిగ్గుగా ఏకంగా మన తల్లులు, చెల్లెళ్లపై దారుణ వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరమని చంద్రబాబు అన్నారు. వాళ్లు ఎప్పుడూ అనుసరించే ఈ విష సంస్కృతిపై తిరుగుబాటుగా గత ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చినా వైఖరిలో మార్పు రాలేదనేది సుస్పష్టమైందని పేర్కొన్నారు. రాజధాని గురించి, ఆ ప్రాంత మహిళల వ్యక్తిత్వాలను అవమానించేలా వేశ్యలు అంటూ చేసిన దారుణ వ్యాఖ్యలను ఉపేక్షించే ప్రసక్తే లేదని చంద్రబాబు తేల్చి చెప్పారు. రాజకీయ, మీడియా ముసుగులో జరుగుతున్న ఇటువంటి వికృత పోకడలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. తన సొంత మీడియా ఛానల్ ద్వారా జరిగిన ఈ దారుణాన్ని ఒక మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ఇప్పటికీ ఖండించకపోవడం, స్త్రీ జాతికి క్షమాపణ చెప్పకపోవడం మరింత విచారకరమని చంద్రబాబు పేర్కొన్నారు. రాజధానిపై విషం చిమ్మే కుట్రలో గట్టు దాటి మహిళల మనోభావాలను గాయపరచిన వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గత విధ్వంస ప్రభుత్వంపై రాజధాని మహిళల పోరాటాన్ని మనసులో పెట్టుకుని ఆ ప్రాంత మహిళలపై ఉద్దేశపూరకంగా, నీచాతినీచంగా చేసిన ఈ వ్యాఖ్యలు మొత్తం మహిళా సమాజాన్నే అవమానించారని అన్నారు. మహిళలను గౌరవించే, వారి ఆత్మగౌరవానికి అండగా నిలిచే కూటమి ప్రభుత్వం ఈ నీచ సంస్కృతికి చెక్ పెట్టే బాధ్యత తీసుకుంటుందని చెప్పారు.

## మాకు సంబంధం లేదని

# ఆ చానెల్ తప్పించుకోలేదు

ఈ నేల చారిత్రక, ఆధ్యాత్మిక, బౌద్ధ వారసత్వాన్ని అవమానించేలా ఉన్నాయని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దుష్ప్రచారాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. "ఆ మాటలను ఒక వ్యక్తి చేసిన వ్యాఖ్యలుగా చూడవద్దు. ఆ ఛానెల్ కూడా ఆ వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు, అవి సదరు వ్యక్తి అభిప్రాయం, మాకు మహిళలంటే ఎంతో గౌరవం అంటూ తప్పించుకోలేదు. వాటిని ప్రసారం చేయడమే కాదు చర్చ సందర్భంలో కనీసం ఖండించి, తప్పుబట్టలేదు. అంటే ఆ చర్చ వెనుక, నీచ భాషతో రాజధాని ప్రాంతాన్ని, అక్కడ నివసిస్తున్న మహిళలను, ఈ ప్రాంత చారిత్రక నేపథ్యాన్ని, విలసిల్లిన బౌద్ధాన్నీ అవమానించి అవహేళన చేయాలనే కుటిల యత్నం దాగి ఉందనే విషయాన్ని అందరూ గుర్తించాలి" అని స్పష్టం చేశారు.

### - ఆచార్య నాగార్జునుడు కాలంలో విలసిల్లిన బౌద్ధం

అమరావతిపై నీచ ప్రచారానికి దిగిన వ్యక్తులకు, ముఠాలకు కనీసం ఆ ప్రాంత చారిత్రక నేపథ్యం, ఆధ్యాత్మిక విశేషాలు కూడా తెలియవు అనిపిస్తోంది. మౌర్యులు, ఇక్ష్వాక రాజుల శాసనాలు లభ్యమయ్యాయి. కాకతీయులు ఈ ప్రాంతంలో శాసనాలు వేయించారు. బౌద్ధం విలసిల్లిన నేల అని చైనా యాత్రికుడు హ్యూయన్ త్సాంగ్ రచనలు చెబుతున్నాయి. ఆచార్య నాగార్జునుడు నడయాడిన ప్రాంతమిది. మహాయాన బౌద్ధం ముఖ్య సంప్రదాయంగా ఆ ధర్మం విస్తరించింది. ఆ సంప్రదాయంతోపాటు ఇతర సంప్రదాయాలూ ఇక్కడ ఆదరణ పొందాయి. కాబట్టే ఈ ప్రాంతాన్ని బౌద్ధులు పవిత్రంగా భావిస్తారు. నాటి అమరావతి శిల్పకళారీతి.. బౌద్ధం విస్తరించిన శ్రీలంక, ఆగ్నేయాసియా దేశాల్లో అదరణ పొందింది. ఇంతటి చారిత్రక నేపథ్యం కలిగిన ఈ ప్రాంతంపై నీచ వ్యాఖ్యలు చేసే వ్యక్తులు- ఆ ధర్మాలను విశ్వసించేవారి గురించి ఎప్పుడైనా ఆలోచించారా?

### - కుల ముద్రలు వేశారు.. మహిళలను అవమానిస్తున్నారు

రాజధానిపై గత పాలకుడు, ఆయన సహచరులు కుత్సితమైన వ్యాఖ్యలు చేస్తూ అమరావతి ప్రతిష్ఠను దిగజార్చాలని చూశారు. రాజధానిని శ్మశానంతో పోల్చారు. కుల ముద్ర వేశారు. భూములు ఇచ్చిన రైతులు దీక్షలు చేస్తే తమ రాజకీయ బలంతో అణచివేసే ప్రయత్నం చేసి కేసులుపెట్టి వేధించారు. రాజధాని కోసం భూములు ఇచ్చినవారిలో 32 శాతం ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల రైతులు ఉన్నారు. తాము భూములు ఇచ్చాము, రాజధాని ఇక్కడే ఉండాలని దీక్షలు చేసిన సదరు సామాజిక వర్గంవారిపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయించి ఇక్కట్ల పాల్జేసింది గత ప్రభుత్వం. 14 శాతం బీసీ రైతులు, 20 శాతం రెడ్డి సామాజిక వర్గం, 18 శాతం కమ్మ, 9 శాతం కాపు, 3 శాతం ముస్లిం రైతులు భూములు ఇచ్చారు. టీవీ ఛానెల్ ద్వారా రాజధాని ప్రాంత మహిళలపై నీచ వ్యాఖ్యలు చేయించారు. అంటే అక్కడ ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర సామాజిక వర్గాల మహిళలందరినీ అవమానించడమే కదా? అమరావతి ప్రాంత చారిత్రక, ఆధ్యాత్మిక విశిష్టతను అవహేళన చేయడమే కదా? ఈ ప్రాంతంపై కక్షపూరితంగా, ప్రజా రాజధానిగా అభివృద్ధి చేస్తున్న ప్రాంతంపై చెడు ముద్ర వేయడమే ఆ ముఠా దురుద్దేశంగా కనిపిస్తోంది. ఈ విధంగా కుట్రలు చేసి దుష్ప్రచారం చేసిన వ్యక్తులపైనా, వారి వెనుక ఉన్నవారిపైనా రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది. నీచ వ్యాఖ్యలు చేసినవారిపై చట్ట ప్రకారం చర్యలకు పోలీసులు ముందుకు వెళతారు" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## అంబేద్కర్ జ్ఞానమాల

# కార్యక్రమంలో ఆస్ట్రేలియా బృందం



కీసర: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం అంబేద్కర్ సంఘం నేతలు కృషి చేయడం చాలా అభినందనీయమని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. కీసర మండల కేంద్రంలో ఆదివారం డాక్టర్ బీఆర్. అంబేద్కర్ 175వ వారం జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చామకూర మల్లారెడ్డితో పాటు ఆస్ట్రేలియా డెలిగేషన్ మినిస్టర్స్, పార్లమెంట్ సెక్రటరీలు పాల్గొని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ సంప్రదాయ పద్ధతిలో బోనాలు, బతుకమ్మలతో ఆస్ట్రేలియా బృందానికి కీసర మహిళ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. ఆస్ట్రేలియా షీనా వాట్ ఎంపీకి మల్లారెడ్డి బతుకమ్మను ఎత్తారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. ఆస్ట్రేలియా నుంచి వచ్చిన ఆస్ట్రేలియా డెలిగేషన్ మినిస్టర్, పార్లమెంట్ సెక్రటరీలు ఇండియాకు వచ్చి కీసరలోని అంబేద్కర్‌కు జ్ఞానమాలను సమర్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం మండల అంబేద్కర్ అధ్యక్షులు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్‌లు ఆస్ట్రేలియా బృందానికి డాక్టర్ అంబేద్కర్ చిత్రపటాన్ని అందించి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుర్రం మల్లారెడ్డి స్వచ్ఛంద సంస్థ చైర్మన్, ఆస్ట్రేలియా డెలిగేషన్ కన్వీనర్ గుర్రం శ్రీధర్‌రెడ్డి, ఆస్ట్రేలియా డెలిగేషన్ మినిస్టర్స్ పాలిన్ రిచర్డ్స్, పార్లమెంట్ సెక్రటరీ బెలిండా విల్సన్, జూలియన్ ఆడిసన్, అనిల్ కొలన్, మండల నేతలు నాయకపు వెంకటేశ్ ముదిరాజ్, గుర్రం మల్లారెడ్డి, సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు. ఆస్ట్రేలియా బృందం వారంతా కీసరలో అంబేద్కర్‌కు జ్ఞానమాల అనంతరం కీసరగుట్టకు వెళ్లి స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ సిబ్బంది వారికి ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వారిని శాలువలతో ఘనంగా సత్కారించారు.

## కొలువుదీరిన కొత్త మంత్రులు

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ గౌడ్, దామోదర రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ధనసరి అనసూయ, కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర డిజిపి జితేందర్, ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్, పలువురు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### - తెలంగాణలో 15 మంది మంత్రులు.. సామాజిక సమీకరణాలు..

- 64 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలలో బీసీలు 7 మంది ఎమ్మెల్యేలు ఉండగా పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరిలకు మంత్రి పదవులు వచ్చాయి.
- రెడ్డి సామాజికవకవర్గం నుంచి రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.
- 15 మంది ఎస్సీ ఎమ్మెల్యేలు ఉండగా.. భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహ, వివేక్, అడ్లూరి లక్ష్మణ్.
- బ్రాహ్మణ సామాజిక వర్గం నుంచి శ్రీధర్ బాబు మంత్రిగా ఉన్నారు.
- ఎస్టీ సామాజిక వర్గం నుంచి దనసరి అనసూయ (సీతక్క).
- వెలమ, కమ్మ సామాజికవర్గాల నుంచి జూపల్లి కృష్ణారావు, తుమ్మలనాగేశ్వరావు మంత్రులుగా కొనసాగుతున్నారు.

### - ఏడాదిన్నర తరువాత కేబినెట్ విస్తరణ

2023 డిసెంబర్ లో తెలంగాణలో తొలిసారి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైంది. దాదాపు 18 నెలలకు కేబినెట్ విస్తరణ చేశారు. కేబినెట్‌లో కొత్తగా ముగ్గురికి అవకాశం ఇచ్చారు. ఎస్సీల నుంచి ఇద్దరు వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, బీసీ సామాజిక వర్గం నుంచి వాకిటి శ్రీహరిలను మంత్రి పదవి వరించింది. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్తున్న పలుమార్లు రాష్ట్ర కేబినెట్ విస్తరణ అని ప్రచారం జరిగేది. అదే సమయంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, పెద్ది సుదర్శన్, ప్రేమ్ సాగర్ రావు, వివేక్ వెంకటస్వామి, విజయశాంతిలకు కేబినెట్ ఛాన్స్ దక్కుతుందని ప్రచారంలో ఉండేది. మరికొందరు నేతలు సైతం తమకు మంత్రి పదవి ఇవ్వాలని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లేవారు. ఈ క్రమంలో మీనాక్షి నటరాజన్ తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జ్ గా బాధ్యతలు చేపట్టాక పరిస్థితిలో మార్పు వచ్చింది. రాష్ట్ర మంత్రులతో పాటు సీనియర్ నేతలు, కాంగ్రెస్ అధిష్టానంతో చర్చించిన తరువాత మాల నుంచి వివేక్, మాదిగ సామాజిక వర్గం నుంచి ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్, ముదిరాజ్ సామాజిక వర్గం నుంచి వాకిటి శ్రీహరిలకు మంత్రి పదవులు ఇచ్చారు. మక్తల్ నియోజకవర్గానికి వాకిటి శ్రీహరి ప్రాతినిథ్యం వహిస్తున్నారు.

## ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అంత్యక్రియలు పూర్తి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ పార్టీ నేత, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ (62) అంత్యక్రియలు ముగిశాయి. ఆదివారం మధ్యాహ్నం జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో ప్రభుత్వ అధికారిక లాంఛనాల మధ్య మాగంటి అంత్యక్రియలు నిర్వహించారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, ఆదివారం ఉదయం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన మృతితో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మాగంటి గోపీనాథ్ అంతిమ సంస్కారాలు కన్నీటి వీడ్కోలు నడుమ జరిగాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు తుది నివాళులర్పించారు. అంతకుముందు జరిగిన అంతిమయాత్రలో కేటీఆర్, హరీశ్ రావు తదితరులు పాడె మోశారు. పోలీసులు మాగంటి భౌతికకాయానికి గౌరవ వందనం సమర్పించారు. గాల్లోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపి అధికారిక లాంఛనాలను పూర్తి చేశారు. మాగంటి గోపీనాథ్ గత మూడు రోజులుగా గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. ఈ నెల 5న ఇంట్లో ఉన్న సమయంలో ఆయనకు తీవ్రమైన గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి, ఆయన కార్డియాక్ అరెస్ట్‌కు గురైనట్లు నిర్ధారించారు. వెంటనే సీపీఆర్ చేయడంతో గుండె స్పందించింది. అనంతరం నాడీ, రక్తపోటు సాధారణ స్థితికి రావడంతో ఐసీయూలో వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు. అయితే, మాగంటి గోపీనాథ్ గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత సమస్యలతో కూడా పోరాడుతున్నారు. ఈ క్రమంలో మూడు నెలల క్రితం ఆయన ఏఐజీ ఆసుపత్రిలోనే చేరి డయాలసిస్ చేయించుకున్నట్లు సమాచారం. గుండెపోటుతో మూడు రోజులుగా చికిత్స పొందుతున్నప్పటికీ, ఆయన ఆరోగ్యం విషమించడంతో ఆదివారం ఉదయం 5:45 గంటల ప్రాంతంలో తుదిశ్వాస విడిచారని వైద్యులు తెలిపారు. ఆయన ఆకస్మిక మరణం పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

# ప్లీజ్ అర్థం చేసుకోండి

కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన ముగ్గురూ మొదటి సారి శాసనసభకు ఎన్నికైన వారే కావటం విశేషం. అయితే ఎంతో మంది సీనియర్లు ఈసారి జరుగుతున్న మంత్రివర్గ విస్తరణలో తమకు స్థానం దక్కుతుందని భావించారు. అయితే వారికి కాకుండా మొదటిసారి శాసనసభకు ఎన్నికైన వారికి అవకాశం కల్పించడం వారందరికీ ఆగ్రహాన్ని తెప్పించింది. మంత్రివర్గంలో చోటు లభించక చాలామంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీవ్ర నిరాశకు లోనయ్యారు. ముఖ్యంగా సుదర్శన్ రెడ్డి, ప్రేమ్ సాగర్ రావు,మల్ రెడ్డి రంగారెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వంటి నేతలు తీవ్ర అసహనానికి గురైనట్టు సమాచారం. అయితే కాంగ్రెస్ పార్టీలో మంత్రివర్గ విస్తరణ తర్వాత మంత్రి పదవులు దక్కని నేతల అసంతృప్తిని చల్లార్చేందుకు బుజ్జగింపు ప్రక్రియ మొదలు పెట్టింది కాంగ్రెస్ అధినాయకత్వం. ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, ప్రేమ్ సాగర్ రావు వంటి నేతలతో చర్చలు జరిపే ప్రయత్నాలు చేస్తున్నారు. మీనాక్షి నటరాజన్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ తదితరులు, జూబ్లీహిల్స్ లోని సుదర్శన్ రెడ్డి ఇంటికి వెళ్లి సముదాయించినట్లు తెలుస్తోంది. కేవలం సామాజిక సమతుల్యతను దృష్టిలో ఉంచుకొని ఈ ఎంపిక జరిగినట్లు వారు వివరించినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత బేగంపేటలోని ప్రేమ సాగర్ ఇంటికి వెళ్లినట్టు సమాచారం. ఇక మరోవైపు మల్ రెడ్డి రంగారెడ్డితో కూడా ఫోన్లో మాట్లాడి బుజ్జగించిన దృష్ట్యా ఆయన ప్రెస్ మీట్ వాయిదా వేసుకున్నట్లు తెలుస్తోంది. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తోను మాట్లాడి సముదాయించే ప్రయత్నం చేయనున్నట్టు సమాచారం. ఏదేమైనప్పటికీ మంత్రి పదవి వస్తుందని ఆశించి భంగపడి అలిగిన వారిని, బుజ్జగించే పనిలో కాంగ్రెస్ నాయకులు ప్రస్తుతం బిజీగా ఉన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

అవసరమైన ఎమర్జెన్సీ ట్రావెల్ డాక్యుమెంట్ జారీ కావడంతో ఆయన హైదరాబాద్‌కు తిరిగొచ్చారు. గత ఏడాది మార్చి 10న ప్రభాకర్ రావుపై ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు కాగా, మార్చి 11న అమెరికాకు వెళ్లి, ఇన్ని రోజులు అక్కడే ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం గతంలో ప్రభాకర్ రావు పాస్‌పోర్టు రద్దు చేసింది. అతడు భారత్‌కు తిరిగొచ్చేందుకు ట్రావెల్ డాక్యుమెంట్ జారీ, లేక పాస్ పోర్ట్ తిరిగివ్వాలని కోర్టు ఆదేశించింది. ప్రభాకర్ రావు దాఖలు చేసుకున్న పిటిషన్‌ను జస్టిస్ సతీష్ చంద్ర శర్మ, జస్టిస్ బి.వి నాగరత్నల బెంచ్ విచారించింది. పాస్‌పోర్టు లేక సంబంధిత అనుమతి పత్రం అందిన 3 రోజుల్లో భారత్‌కు తిరిగి వస్తానని ప్రభాకర్ రావు కోర్టుకు రాతపూర్వక హామీ ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ ఆగస్టు 5కు వాయిదా వేశారు.

## నేను కూడా ఓ ఆహ్వానితుడ్ని.. అంతే!

నన్ను స్టేడియంకు ఆహ్వానించలేదు" అని ఆయన వివరించారు. చిన్నస్వామి స్టేడియం సమీపంలోని విధానసౌధ వెలుపల ముఖ్యమంత్రి, ఇతర నేతలు క్రికెటర్లను కలిశారు. అభిమానుల విజయోత్సవ ర్యాలీ అక్కడే ముగిసింది. అయితే, ఈ వీఐపీల రాకతో పోలీసు బలగాలను విభజించాల్సి వచ్చిందని, దీంతో 1500 మంది పోలీసులున్నా భద్రతా ఏర్పాట్లు పలుచనయ్యాయని ఆరోపణలున్నాయి. ఈ వైఫల్యమే తొక్కిసలాటకు ప్రధాన కారణాల్లో ఒకటని రాష్ట్ర ప్రతిపక్షమైన బీజేపీ ఆరోపించింది. ఈ ఘటనకు సంబంధించి తగిన భద్రతా ఏర్పాట్లు చేయడంలో పోలీసులు విఫలమయ్యారని రాష్ట్ర ప్రభుత్వం ఆరోపించింది. నగర పోలీసు చీఫ్‌తో సహా ముగ్గురు ఉన్నతాధికారులను "విధి నిర్వహణలో నిర్లక్ష్యం" వహించారన్న ఆరోపణలపై సస్పెండ్ చేశారు. పోలీసులపై తీసుకున్న ఈ చర్య బీజేపీ ఆగ్రహానికి కారణమైంది. ఈ విషయంలో వారిని బలిపశువులను చేశారని ఆ పార్టీ విమర్శించింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లే ఈ తొక్కిసలాటకు ప్రత్యక్ష కారణమని కర్ణాటక అసెంబ్లీ ప్రతిపక్ష నేత ఆర్. అశోక్ ఆరోపించారు. తొలిసారి ఐపీఎల్ టోర్నమెంట్ గెలిచిన ఆర్సీబీ ఆటగాళ్ల సన్మాన కార్యక్రమంలో జరిగిన ఈ తొక్కిసలాటలో 11 మంది మరణించగా, 47 మంది గాయపడ్డారు. 18 ఏళ్లుగా ఆ రోజు కోసం ఎదురుచూసిన లక్షలాది మంది అభిమానులు చిన్నస్వామి స్టేడియానికి పోటెత్తారు. ప్రవేశం ఉచితమని ఆర్సీబీ ప్రకటించడంతో ఒక్కసారిగా గేటు వద్దకు దూసుకెళ్లారు. ఈ ఘటనపై రాష్ట్ర నేర పరిశోధన విభాగం (సీఐడీ) దర్యాప్తు చేస్తోంది. అంతకుముందు, హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ మైఖేల్ కున్హాతో ఏకసభ్య కమిషన్‌తో విచారణకు ముఖ్యమంత్రి ఆదేశించారు. శుక్రవారం, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) మార్కెటింగ్ హెడ్, డీఎన్ఏ ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ సిబ్బందితో సహా నలుగురిని అరెస్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు.

## కొమురవెల్లి మల్లన్న క్షేత్రంలో భక్తుల రద్దీ..



చేర్యాల: కొమురవెల్లి మల్లికార్జున స్వామి క్షేత్రంలో ఆదివారం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వేసవి సెలవులు ముగింపు దశకు రావడంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తుల తరలివచ్చారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని సుమారు 25వేల మంది భక్తులు ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. శనివారం సాయంత్రం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ఆదివారం స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టడం వంటి మొక్కులు చెల్లించుకోవడంతో పాటు మరికొందరు భక్తులు స్వామి వారి నిత్య కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. అలాగే కొండపైన ఉన్న ఎల్లమ్మను దర్శించుకోవడంతో పాటు మట్టి పాత్రలతో అత్యంత భక్తిశ్రద్ధలతో బోనం తయారు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మరికొందరు రాతిగీరలు వద్ద ప్రదక్షిణలు, కోడెల స్తంభం వద్ద కోడెలు కట్టి పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో అన్నపూర్ణ, ఏఈవో బుద్ది శ్రీనివాస్, సిబ్బంది, ప్రధానార్చకుడు మహాదేవుడి మల్లికార్జున్, సూపరింటెండెంట్లు శ్రీరాములు, సురేందర్‌రెడ్డి, సిబ్బంది, అర్చకులు, ఒగ్గు పూజారులు, భక్తులకు సేవలందించారు.

# గోదావరిలో గల్లంతైన ఆరుగురు మృతదేహాలు లభ్యం..
# 18 గంటలపాటు కొనసాగిన గాలింపు చర్యలు



మహదేవపూర్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ మండలం మేడిగడ్డ గోదావరిలో గల్లంతైన ఆరుగురు విద్యార్థుల మృతదేహాలు లభ్యమయ్యాయి. శనివారం అర్ధరాత్రి వరకు గల్లంతైన విద్యార్థుల ఆచూకీ దొరకకపోవడంతో పరిస్థితులు అనుకూలించక గాలింపు నిలిపివేసిన అధికారులు ఆదివారం ఉదయమే మళ్లీ గాలింపు చర్యలను ప్రారంభించారు. మధ్యాహ్నం వరకు ఆరుగురి మృతదేహాలను వెలికితీశారు. చివరి మూడు మృతదేహాల ఆచూకీ లభించకపోవడంతో మత్స్యకారుల వలలతో గాలించి స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాలను మహాదేవ్‌పూర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈతకు వెళ్లి మృత్యువు ఒడిలోకి చేరిన పిల్లలను చూసి తల్లిదండ్రులు, బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు. మహాదేవ్ పూర్ మండలం అంబటిపల్లిలో పట్టి వెంకటస్వామి కుటుంబంలో ఈ నెల 5న జరిగిన ఓ శుభకార్యంలో పాల్గొనేందుకు వచ్చిన పట్టి మధుసూదన్ (18), పట్టి శివ మనోజ్ (15), తొగరి రక్షిత్ (13), కర్ణాల సాగర్ (16), మహాముత్తారం మండలం కొర్లకుంటకు చెందిన బొల్లెడ్ల రాంచెందర్ (17), పసుల రాహుల్ (19) లు మృతి చెందారు. గల్లంతైన వారికోసం గ్రామానికి చెందిన ఈతగాళ్లతో పాటు అక్కడికి చేరుకున్న కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి గజ ఈతగాళ్లను పిలిపించి గాలించారు. సింగరేణి రెస్క్యూ టీంతో గాలించినా ఆచూకీ దొరకలేదు. ఘటన శనివారం సాయంత్రం 6 గంటలకు జరుగగా 18 గంటల నిరీక్షణ అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్, ఆడిషనల్ ఎస్పీ నరేశ్ ఆధ్వర్యంలో ఎల్డీఆర్ఎఫ్, డీడీఆర్ఎఫ్. అగ్నిమాపక సిబ్బంది. సింగరేణి రెస్క్యూ టీం, పోలీసులు చేపట్టిన ఆపరేషన్ మృతదేహాలను వెలికితీశారు. మేడిగడ్డ ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆరోపించారు. ఆదివారం ఆయన మహాదేవ్ పూర్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మృతుల కుటంబాలను పరామర్శించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మేడిగడ్డ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా పక్కన పెట్టిందని, అక్కడ వరద ప్రవాహం పెరుగుతుందని తెలిసినా కనీస రక్షణ చర్యలు చేపట్టలేదని అన్నారు. దీంతో ఆరుగురు పిల్లలు ప్రాణాలు కోల్పోయారని, ఇందుకు ప్రభుత్వం బాధ్యత వహించి ప్రతి కుటంబానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ ప్రాజెక్టు వద్దకు పర్యాటకుల తాకిడి పెరిగే అవకాశం ఉందని, అక్కడ ప్రభుత్వం రక్షణ చర్యలు చేపట్టాలన్నారు.

## మహిళా న్యాయమూర్తి మంగళసూత్రం చోరీ..
# పది మంది ఆడ దొంగలు అరెస్ట్




లక్నో: ఆలయాన్ని దర్శించిన మహిళా న్యాయమూర్తి మెడలోని మంగళసూత్రాన్ని ఆడ దొంగలు తెంపుకెళ్లారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు దర్యాప్తు చేశారు. పది మంది మహిళా దొంగలను అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని మధురలో ఈ సంఘటన జరిగింది. మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినీ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి ప్రేమా సాహు, జూన్ 1న కుటుంబ సభ్యులతో కలిసి బృందావనంలోని ఠాకూర్ రాధారామన్ ఆలయాన్ని దర్శించారు. ఈ సందర్భంగా భక్తుల మాదిరిగా నటించిన ఆడ దొంగలు ఆ మహిళ న్యాయమూర్తి మెడలోని బంగారు మంగళసూత్రాన్ని దొంగిలించారు. కాగా, జడ్జి ప్రేమా సాహు ఫిర్యాదుపై పోలీసులు స్పందించారు. బృందావనంలో భక్తుల రద్దీ నేపథ్యంలో చోరీలు, పిక్‌పాకెటింగ్‌కు పాల్పడే దొంగలను గుర్తించేందుకు పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో శనివారం పది మంది మహిళా దొంగలను అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. పురుషులు, మహిళలకు చెందిన చోరీ చేసిన పలు పర్సులను వారి నుంచి స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. మరోవైపు ఆధార్ కార్డులు, పాన్ కార్డులు, డెబిట్ కార్డులు, డ్రైవింగ్ లైసెన్స్‌లు, ఇతర ముఖ్యమైన పత్రాలతో సహా రూ.18,652 నగదు ఆ పర్సుల్లో ఉన్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌కు చెందిన మహిళలు ఇక్కడకు వచ్చి దొంగల ముఠాగా ఏర్పడి చోరీలకు పాల్పడుతున్నారని చెప్పారు. అరెస్టు చేసిన ఆడ దొంగలను జైలుకు తరలించినట్లు వెల్లడించారు.

# ఉట్నూర్ జడ్పీ పాఠశాలలో ఘనంగా పూర్వ విద్యార్థుల వజ్రోత్సవ వేడుకలు



ఉట్నూర్ : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ ప్రారంభం నుంచి 2025 వరకు పాఠశాలలో చదువుకున్న పూర్వవిద్యార్థులు వజ్రోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. 1950 నుంచి 2025 వరకు టెన్త్ క్లాస్ బ్యాచ్‌ల పూర్వ విద్యార్థులు మండలంలోని జేఎస్ఎన్ ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు.వేదికపై నాటి గురువులను బ్యాండు మేళాలతో స్వాగతం పలికి సన్మానించి, గత స్మృతులను నెమరువేసుకున్నారు. తమ పాఠశాల రోజులను గుర్తు చేసుకొని, ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఎంపీ గోడం నగేశ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించిన కమిటీ సభ్యులను ప్రశంసించారు.ఉపాధ్యాయుల సూచించిన మార్గంలోనే ప్రస్తుతం వివిధ రంగాల్లో, హోదాల్లో ఉన్నామని సభ్యులు అన్నారు. సమాజాన్ని దశ, దిశ ను మార్చే విధంగా ఉపాధ్యాయుల కృషి ఎన్నటికీ మరువలేనిదన్నారు. ఎంపీ గోడం నగేశ్ మాట్లాడుతూ తాను ఇదే పాఠశాలలో ఛాత్రోపాధ్యాయునిగా పని చేశానని గుర్తు చేశారు.

# ఆ సంఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి : పుట్ట మధుకర్

మహాదేవపూర్, జూన్ 8: మేడిగడ్డ బరాజ్‌లో ఆరుగురు యువకులు గల్లంతై మృత్యువాత పడిన ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మహాదేవపూర్ ప్రభుత్వ హాస్పిటల్ వద్ద మేడిగడ్డ బరాజ్ వద్ద గల్లంతైన యువకుల మృతుల కుటంబాలను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మేడిగడ్డ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగానే పక్కన పెట్టిందని, అక్కడ వరద ప్రవాహం పెరుగుతుందని తెలిసినా కనీసం అక్కడ ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే అభం శుభం తెలియని ఆరుగురు పిల్లలు ప్రాణాలు కోల్పోయారని, ఇందుకు ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఒక్కో బాధిత కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా అందించి అన్ని విధాల ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మేడిగడ్డ ప్రాజెక్టు వద్దకు పర్యాటకుల తాకిడి పెరిగే అవకాశం ఉందని, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా అక్కడ ప్రభుత్వం రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు, మహిళ మండల అధ్యక్షురాలు ఒడేటి స్వప్న, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు ఎండీ అలీమ్ ఖాన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రకాష్, కూరతోట శ్రీహరి, కారెంగుల బాపూరావు, వంశీ, బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేహశ్రీకి కన్నీటి వీడ్కోలు.. చివరి చూపుకు నోచుకోని కన్నతల్లి



కురవి: మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రానికి చెందిన తొడుసు నేహశ్రీ (15) శనివారం సాయంత్రం మండల కేంద్ర శివారు లింగ్యాతండా వద్ద 365 జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం పాఠకులకు తెలిసిందే. ఆ ప్రమాదంలోనే గాయపడిన తల్లి సరిత అపస్మారక స్థితిలోకి చేరగా వైద్యుల సలహా మేరకు ఖమ్మం దవాఖానలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఈ దుర్ఘటన కురవి గ్రామాన్ని విషాదంలో ముంచింది. కుమార్తె నేహ మృతిచెందిన వార్త తెలియగానే తండ్రి వెంకన్న కూడా అపస్మారకస్థితిలోకి చేరడంతో ఆ కుటుంబంలో మరింత విషాదం నెలకొంది. అటు తల్లి సరిత కుమార్తెను కడచూపుకు కూడా నోచుకోలేదు. కనీసం తల్లికి కుమార్తె మరణ వార్త కూడా తెలియదు. ఆదివారం నిర్వహించిన అంత్యక్రియలకు గ్రామస్తులు, బంధువులు పెద్ద ఎత్తున హాజరై కన్నీటి వీడ్కోలు తెలిపారు. మరో రెండు రోజుల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం జాయిన్ కావల్సిన నేహశ్రీ చిన్న వయస్సుల్లోనే ఆకస్మికంగా మృతిచెందడంతో ఊరంతా శోకసంద్రంలో మునిగిపోయింది. మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ బాలిక నేహశ్రీ మృతదేహాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యాడు. నేహశ్రీకి నివాళులు అర్పించాడు. తండ్రిని ఓదార్చి తల్లి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, తోట లాలయ్య, నాగయ్య, గుగులోత్ రవి, నూతక్కి నర్సింహారావు, సాంబశివరావు, మేక నాగిరెడ్డి, దుర్గెల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థానానికి వాహనాల విరాళం ఇచ్చిన కెనరా బ్యాంక్



శ్రీశైలం : ప్రముఖ క్షేత్రమైన శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి కెనరా బ్యాంక్ అధికారులు బొలెరో మ్యాక్స్ పికప్, బొలెరో క్యాంపర్ వాహనాలను విరాళంగా అందించారు. దేవస్థానం ఈవో శ్రీనివాసరావుకు కెనరా బ్యాంక్ కర్నూలు ప్రాంతీయ కార్యాలయం అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సుశాంత్ కుమార్ వాహనాలకు సంబంధించిన పత్రాలను అందజేశారు. రెండు వాహనాల విలువ సుమారు రూ.21.50 లక్షలకుపైగా ఉంటుందని తెలిపారు. ఆదివారం ఉదయం గంగాధర మండపం వద్ద వాహనాలకు వాహన పూజలు చేయించి.. వాటిని ఈవోకు అందజేశారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు నాగేశ్వరరావు కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్ వెంకటేశ్ గౌడ్, శ్రీశైలం బ్రాంచ్ మేనేజర్ హనుమంత్ రెడ్డి పాల్గొన్నారు. దేవస్థానానికి వివిధ అవసరాల కోసం వాహనాలను అందించిన బ్యాంక్ అధికారులకు శ్రీశైల క్షేత్ర అధికారులు ధన్యవాదాలు తెలిపారు.

# బీఆర్ఎస్ మాత్రమే సెక్యులర్ పార్టీ బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు



కోహీర్ : కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ మాత్రమే సెక్యులర్ పార్టీ అని బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు పేర్కొన్నారు. ఆదివారం కోహీర్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు. గత సీఎం కేసీఆర్ హయాంలో ముస్లిం నేతలకు అనేక పదవులను ఇచ్చి గౌరవించారని వారు గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఒక్క ముస్లిం నేతకు పదవి ఇవ్వలేదని విమర్శించారు. సెక్యులర్ పార్టీ అని చెప్పుకునే కాంగ్రెస్ పని తీరు అందుకు విరుద్ధంగా ఉందన్నారు. ముస్లింలకు ప్రాధాన్యత ఇవ్వని కాంగ్రెస్‌లో ఒక్క ముస్లిం కూడా ఉండొద్దని సూచించారు. నిజమైన సెక్యులర్ పార్టీ అయిన బీఆర్ఎస్‌లోకి రావాలని కోరారు. ఈ సమావేశంలో సందీప్, దినకర్, అస్లాం, వాజీద్, తదితరులున్నారు.

# ఎమ్మెల్యే మురళీ నాయక్‌ను అడ్డుకున్న గిరిజన రైతులు



మహబూబాబాద్ రూరల్ : స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్‌కు చేదు అనుభవం ఎదురైంది. పట్టణ శివారులోని శనిగపురం రోడ్డులో డాక్టర్ ప్రమోద్ రెడ్డి నూతనంగా నిర్మించిన పాఠశాల ప్రారంభోత్సవానికి వెళుతున్న క్రమంలో గిరిజన రైతులు ఎమ్మెల్యే మురళీ నాయక్ వాహనాన్ని అడ్డుకున్నారు. గిరిజన భూములను ఆక్రమించి అనేక నిర్మాణాలు చేసి పాఠశాల నిర్మించి అదే పాఠశాలను ప్రారంభించడానికి వెళ్తున్నావా? అని ఎమ్మెల్యేను గిరిజన రైతులు నిలదీశారు. గిరిజన రైతులకు అండగా నిలవాల్సిన ఎమ్మెల్యే నే అగ్రవర్ణానికి చెందిన వారికి సపోర్టుగా నిలవటం ఏమిటి అని ప్రశ్నించారు. సమాచారం అందుకున్న టౌన్ పోలీసులు రైతులకు సర్ది చెప్పినా తమ నిరసనను విరమించలేదు. దీంతో ఎమ్మెల్యే చేసేదేమి లేక ప్రైవేటు పాఠశాలను ప్రారంభించకుండానే వెనుదిరిగారు. ఈ ఘటన పట్టణంలో చర్చ నియాంశంగా మారింది. నిరసన కార్యక్రమంలో గిరిజన రైతులు బోడ రమేష్, భూక్య శ్రీను, బాలాజీ, హరి, శాంతి, తార, తదితరులు పాల్గొన్నారు.

# అప్పులపాలై.. కారులో సెలైన్ ఎక్కించుకుని డాక్టర్ ఆత్మహత్య



చెన్నై: యువ వైద్యుడు అప్పులపాలయ్యాడు. కారులో సెలైన్ ఎక్కించుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మూడు రోజులుగా కారు అక్కడ ఉంటడాన్ని స్థానికులు గమనించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. తమిళనాడులోని కొడైకెనాల్‌లో ఈ సంఘటన జరిగింది. డాక్టర్ జాషువా సామ్రాజ్ సేలంలో డాక్టర్ ఆఫ్ మెడిసిన్ (ఎండీ) చదువుతున్నాడు. మధురైలోని ఒక ఆసుపత్రిలో వైద్యుడిగా పనిచేస్తున్నాడు. కాగా, కొడైకెనాల్ సమీపంలోని పూంపరై మారుమూల అటవీ ప్రాంతంలో ఒక కారు మూడు రోజులుగా ఉండటాన్ని స్థానికులు గమనించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడకు చేరుకున్నారు. కారు లోపల డాక్టర్ జాషువా సామ్రాజ్ మరణించి ఉండటాన్ని గమనించారు. కారులో ఉన్న సూసైడ్ నోట్ కూడా స్వాధీనం చేసుకున్నారు. అయితే ఆత్మహత్యకు కారణాన్ని అందులో పేర్కొలేదు. మరోవైపు ఒక మహిళతో రిలేషన్‌షిప్ సమస్య కారణంగా తమ కుమారుడు నిరాశకు గురయ్యాడని అతడి కుటుంబం తెలిపింది. ఆ యువ డాక్టర్ అప్పుల్లో కూరుకుపోయినట్లు దర్యాప్తులో పోలీసులు తెలుసుకున్నారు. అయితే ఆ మహిళ కారణంగానా లేక ఆన్‌లైన్ గేమింగ్ వల్ల అప్పులపాలయ్యాడా అన్నది తెలియలేదు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# కేశంపేట మండలపరిధిలో విరిగిపడిన చెట్ల తొలగింపు



కేశంపేట : రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల పరిధిలోని కోనాయపల్లి, కొత్తపేట గ్రామాల మధ్య విరిగిపడిన చెట్లను గ్రామానికి చెందిన యువ నాయకుడు జి.సురేశ్ ఆధ్వర్యంలో తొలగించారు. కేశంపేట మండలంలో శనివారం భారీ ఈదురుగాలులతో కూడిన వర్షానికి రహదారికి ఇరువైపుల గల చెట్లు విరిగిపడి ప్రయాణికులు, వాహనదారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగించాయి. దీంతో స్పందించిన సురేశ్.. తన సొంత డబ్బులు వెచ్చించి జేసీబీ సాయంతో రహదారిపై అడ్డంగా పడిన చెట్లను తొలగించారు. కొత్తపేట నుంచి మహేశ్వరం వయా హైదరాబాద్‌కు వాహనదారులు, ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారని.. అలాంటి మార్గంలో విరిగిపడిన చెట్లను తొలగించి ప్రయాణానికి సుగమం చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# వచ్చాడు గెలిచాడు

## తెలంగాణ మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్

- ప్రమాణ స్వీకారం చేసిన ధర్మపురి ముద్దుబిడ్డ
- తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నిక
- చరిత్ర సృష్టించిన ధర్మపురి శాసన సభ్యుడు

**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్ )** ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ చరిత్ర సృష్టించారు. ఇప్పటికే ఎన్నోసార్లు పోటీ చేసిన లక్ష్మణ్, తొలిసారిగా 2023 ఎన్నికలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ క్యాండిడేట్ కొప్పుల ఈశ్వర్ పై భారీ విజయాన్ని నమోదు చేశారు. దీంతో ప్రభుత్వ విప్ పదవిని ఆయన అలంకరించారు. తాజాగా తెలంగాణ ప్రభుత్వం మంత్రి వర్గ విస్తరణ చేపట్టగా, అందులో ముగ్గురిని మంత్రులుగా ఎంపిక చేసింది. గత ఏడాదిగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలను, నాయకులను ఎంతో ఉత్కంఠతకు గురిచేసిన క్యాబినెట్ విస్తరణలో అనూహ్యంగా అడ్లూరి లక్ష్మణ్ చోటు దక్కించుకున్నారు. దీంతో రాష్ట్ర రాజకీయాలను ఆయన మలుపు తిప్పారు.

### కాంగ్రెస్ పెద్దలకు నా కృతజ్ఞతలు : అడ్లూరి లక్ష్మణ్

సాధారణ కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న తనను ఏకంగా రాష్ట్ర క్యాబినెట్ లోకి తీసుకోవడంపై అడ్లూరి లక్ష్మణ్ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. తన నియామకానికి కృషి చేసిన జాతీయ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మల్లిఖార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ , తెలంగాణ ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పార్టీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, సహచర మంత్రి మండలి సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే రాష్ట్ర పార్టీ కార్యకర్తలకు,



ధర్మపురి ప్రజలకు, కాంగ్రెస్ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.

### ఎన్టీఆర్ హవాలోనూ అడ్లూరిది కాంగ్రెస్ పక్షమే :

1982లోనే విద్యార్థి రాజకీయాలకు పరిచయం అయిన అడ్లూరి లక్ష్మణ్, 1982లో ఎన్టీఆర్ రాజకీయ అరంగేట్రం చేసినా , అడ్లూరి మాత్రం చేతి గుర్తు పార్టీనే నమ్ముకున్నారు. రాష్ట్రం అంతటా టిడిపి హవా నడుస్తున్నా, అడ్లూరి మాత్రం కాంగ్రెస్ పక్షాన నిలిచారు.

### విద్యార్థి రాజకీయాల్లో అడ్లూరి భేష్ :

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని గోదావరిఖని జూనియర్ కళాశాలలో 1982లో ఎన్.ఎస్.యూ.ఐ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1985 వరకు పనిచేశారు. తర్వాత కరీంనగర్



ఉమ్మడి జిల్లాలో విద్యార్థి కాంగ్రెస్ నాయకుడిగా పార్టీని ముందుకు నడిపించారు. అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టారు. ఒక దశలో ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ గాను పనిచేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక, తొలిసారిగా 2014లో ధర్మపురి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. 2018 ఏడాదిలో జరిగిన మందస్తు ఎన్నికల్లోనూ ఓటమి చవిచూసిన అడ్లూరి, ఎట్టకేలకు 2023 ఎన్నికల్లో విజయదుంధుభి మోగించారు. దీంతో తొలిసారిగా తెలంగాణ శాసన సభ్యుడిగా సభలోకి అడుగుపెట్టారు. అనంతరం ప్రభుత్వ విప్ అయ్యారు. 2025లో ఏకంగా మంత్రిగా క్యాబినెట్ లోకి అడుగుపెట్టనున్నారు. ఈ మేరకు ధర్మపురిలో ఎమ్మెల్యేగా మొదటిసారిగా గెలిచిన అడ్లూరి రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త చరిత్ర సృష్టించనున్నారు.

## ఊరించి.. ఉసూరుమనిపించి.. అధిష్టానంపై మానకొండూరు కాంగ్రెస్ కార్యకర్తల గుర్రు



తిమ్మాపూర్ : కాంగ్రెస్ అధిష్టానంపై మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు గుర్రుగా ఉన్నారు. చివరి నిమిషం వరకు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు మంత్రి పదవి వస్తుందని ఆశించిన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు చివరి క్షణంలో పదవి చేజారడంతో నైరాశ్యంలోకి వెళ్లిపోయారు. మంత్రి పదవి ఖాయమైంది అంటూ శనివారం రాత్రి జోరుగా ప్రచారం కావడంతో ఫాలోవర్లు ఆనందంతో, ఉత్సాహంతో రాత్రంతా వేడుకలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఉన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు మంత్రివర్గ విస్తరణలో భాగంగా తప్పకుండా మంత్రి పదవి వస్తుందని అందరూ ఊహించారు. అనుకున్నట్టుగానే చివరి క్షణం వరకు వచ్చినట్టే వచ్చింది.. కానీ తెల్లారేసరికి ఇతర నాయకుల పేర్లు రావడంతో అందరూ షాక్‌కు గురయ్యారు. చివరి క్షణం వరకు ఊరించి ఊసురుమనిపించడంతో ఎక్కడి వారు అక్కడ గప్ చుప్ అయ్యారు. రాష్ట్రంలో ఉన్న మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలను అందర్నీ ఏకతాటిపైకి చేసి తమ వర్గానికి మంత్రి పదవి కావాలని ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలంతా పట్టు పట్టారు. అధిష్టానంపై ఒత్తిడి తేవడంతోపాటు, పలుసార్లు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. అలాగే అధిష్టానం దృష్టికి సైతం తీసుకెళ్లడంతో.. ముందు వరుసలోఉన్న కవ్వంపల్లి సత్యనారాయణకే పదవి ఖాయం అంటూ ముందు నుండి ఊహగానాలు వచ్చాయి. తీరా టైంకు అదే సామాజిక వర్గానికి అడ్లూరి లక్ష్మణ్ కు పదవి వరించడంతో మానకొండూరు కాంగ్రెస్ శ్రేణులు అంతా సైలెంట్ అయిపోయారు. ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణకు మంత్రి పదవి రాకుండా జిల్లాకు చెందిన ఇద్దరు బడా నేతల హస్తం ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. అలాగే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విద్యార్థి దశ నుండి కాంగ్రెస్‌లోనే ఉన్నాడని.. అందుకే ఆయనకు ఇచ్చారని మరో ప్రచారంలో ఉన్నది. ఏదేమైనా మానకొండూరు నియోజకవర్గం చరిత్రలో ఓ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తాడనుకున్న కార్యకర్తలు, ప్రజలు, కవ్వంపల్లి అభిమానులకు ఆశాభంగం ఎదురయింది.

## ఆపరేషన్ కాగర్ నిలిపివేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్



అచ్చంపేట రూరల్ : ఆపరేషన్ కగారును నిలిపి వేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ భవనంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. సీపీఐ నియోజకవర్గ సమితి కార్యదర్శి పెరుముల గోపాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్, అడ్వకేట్ రాజేందర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మస్తాన్ , జేఏసీ కన్వీనర్ కె నర్సయ్య, కేవీప్ఎస్ జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ మాట్లాడారు. రాజ్యాంగ లక్ష్యాలను కేంద్రం పాటించకపోవడం రాజ్యాంగాన్ని అపహస్యం చేయడమేనని విమర్శించారు. మావోయిస్టు పార్టీ స్వచ్ఛంద కాల్పుల విరమణ ప్రకటించగా కేంద్రం మొండిగా నిత్యం కాల్పులు జరుపుతూ భయానక వాతావరణం సృష్టిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి మధ్యవర్తుల ద్వారా ప్రజల సమస్యలపై శాంతి చర్చలు జరపాలని కోరారు. మధ్య భారత దేశంలో నిక్షిప్తమైన సహజ వనరులను ఆదాని , అంబానీ లాంటి గుజరాత్ పెట్టుబడిదారులకు అప్పనంగా అప్పగించడం కోసమే మారణకాండ సాగిస్తున్నారని విమర్శించారు. చత్తీస్‌గఢ్ , కేంద్ర ప్రభుత్వము ఖనిజ సంపద తవ్వకాల కోసం అదాని, వేదాంత, ఎస్సార్ లాంటి బహుళ జాతి కంపెనీలతో 230 ఎంఓయూలు కుదుర్చుకుందని విమర్శించారు. ఈ ఒప్పందాల కాలపరిమితి 2026 నాటికి ముగింపు దశకు రావడంతో పెట్టుబడిదారుల ఒత్తిడితో ఆదివాసీల పై దమనకాండను కొనసాగిస్తుందని విమర్శించారు. వెంటనే ఆపరేషన్ కగారును నిలిపివేయాలని వక్తలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ డివిజన్ నాయకులు, ఎస్టీపీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏ అంబయ్య, పౌర హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి జె బాలయ్య , ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బాలకిష్టయ్య, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి శ్రీశైలం, బీసీ సంఘం నాయకులు నల్లమల్ల యాదయ్య, బీఎస్పీ నాయకులు కృపానందం ,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్పా ల్గొన్నారు.

## సమాజ అభివృద్ధి కి వేదికగా మున్నూరుకాపు సంఘం ఫంక్షన్ హాల్

- మున్నూరుకాపు సామాజిక ఆర్థికాభివృద్ధి కోసం కృషి చేస్తాను
- చొప్పదండి ఎమ్మెల్యే : డాక్టర్ మేడిపల్లి సత్యం
- బూరుగుపల్లిలో శ్రీ వేంకటేశ్వర మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఫంక్షన్ హాల్ ప్రారంభం
- సమాజాన్ని ఓకే తాటిపై తెచ్చేందుకు, యువతలో ఐక్యతను పెంపొందించేందుకు హాల్ నిర్మాణం
- హాల్ నిర్మాణానికి సహకరించిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు
- శ్రీ వేంకటేశ్వర మున్నూరుకాపు సంక్షేమం సంఘం అధ్యక్షులు : పెంచాల మహేష్

బోయినిపల్లి, (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,చొప్పదండి నియోజకవర్గం, బోయినిపల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో నిర్మించిన "శ్రీ వేంకటేశ్వర మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఫంక్షన్ హాల్" ను చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం చేతులమీదుగా ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ "మున్నూరు కాపు సమాజ అభివృద్ధి కోసం ఈ హాల్ ఎంతో ఉపయోగపడనుంది. వివాహాలు, శుభకార్యాలు, సంఘ సమావేశాలు నిర్వహించుకునేలా ఈ హాల్ అభివృద్ధి చేయడం హర్షణీయం. సామాజిక సౌభ్రాత్రతను, ఐక్యతను పెంపొందించే ఈ విధమైన వేదికలు ఎక్కువగా ఏర్పడాలని ఆశిస్తున్నాను. మున్నూరు కాపు సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వ పథకాలను మరింతగా అందించేందుకు నేను ఎల్లప్పుడూ కృషి చేస్తాను" అని పేర్కొన్నారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర మున్నూరు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు పెంచాల మహేష్ మాట్లాడుతూ



"సమాజాన్ని ఒకతాటిపైకి తేచేందుకు,యువతలో ఐక్యతను పెంపొందించేందుకు ఈ హాల్ ఉపయోగపడుతుంది. సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల నిర్వహణకు ఇది గొప్పవేదికగా నిలవనుంది. హాల్ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ మున్నూరుకాపు సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు



తెలియజేస్తున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నారురుకాపు సంఘ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు వన్నెల రమణారెడ్డి,కాంగ్రేడ్6పార్టీ బీసీ సెల్ జిల్లాధ్యక్షులు కూస రవీందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, తదితర పాలకవర్గం సభ్యులు, నాయకులు కొలుపుల ప్రవీణ్, అక్కెనపల్లి ఉపేందర్, లక్ష్మీరాజం, విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, శ్రీ ఆంజనేయ గ్రానైట్ అధినేత, పాములపర్తి వేణు గోపాల చారి, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంతకుముందు గ్రామస్తులు ఎమ్మెల్యే సత్యాన్ని ఘనంగా స్వాగతించి, పూలమాలలు వేసి సన్మానించి, ఎమ్మెల్యే సత్యం చిత్రపటాన్ని బహూకరించారు. అనంతరం హాల్ ను పరిశీలించిన ఎమ్మెల్యే గ్రామస్తులతో కాసేపు ముచ్చటించారు.

## బొప్పాపూర్‌లో విష జ్వరంతో చిన్నారి మృతి.. 6 వేల జనాభాకు ఇద్దరే ఆశావర్కర్లు



ఎల్లారెడ్డిపేట, జూన్ 8 : బొప్పాపూర్‌కు చెందిన మోతుకు రామచంద్రం-రవళి దంపతుల కూతురు హిమాన్షి(4) విషజ్వరం బారిన పడి మృతి చెందిన ఘటన శనివారం రాత్రి జరిగింది. స్థానికులు, మృతి చెందిన చిన్నారి బంధువులు అందించిన వివరాల ప్రకారం రామచంద్రం -రవళి దంపతులకు అను(6), హిమాన్షి(4) ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. రామచంద్రం బతుకుదెరువు నిమిత్తం గల్ఫ్ బాటపట్టి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. రామచంద్రం చిన్న కూతురు హిమాన్షికి శుక్రవారం రాత్రి జ్వరం రావడంతో సిరిసిల్లలోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స చేయించి ఇంటికి తెచ్చారు. శనివారం రోజంతా బాగానే ఉన్నప్పటికీ రాత్రి విచిత్రంగా ప్రవర్తించడం మొదలు పెట్టింది. దీంతోపాటు జ్వరం ఉందని గమనించి చిన్నారిని తల్లి మరోమారు సిరిసిల్లకు చికిత్స కోసం తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించగా అప్పటికే ఫిట్స్?వచ్చి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. కొద్దిసేపటికే చిన్నారి మృతి చెందిందని వైద్య సిబ్బంది తెలుపడంతో చిన్నారి తల్లి రోదనలు మిన్నంటాయి. చిన్నారి మృతి చెందిన సమాచారంతో ఆమె తండ్రి రామచంద్రం గల్ఫ్ నుంచి రావడానికి సమయం పడుతుందని బాడీ ఫ్రీజర్‌లో ఉంచారు. కాగా విషజ్వరం బారిన పడి చిన్నారి మృతి చెందిన ఘటనతో ఆశావర్కర్లు గ్రామంలో సర్వే చేపట్టారు. కాగా బొప్పాపూర్‌లో ఆరువేల జనాభా ఉండగా కేవలం ఇద్దరు ఆశావర్కర్లు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. నిబంధనల ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో వెయ్యి జనాభాకు ఒక్క ఆశావర్కర్ ఉండాలి. గతంలో ముగ్గురు ఆశావర్కర్లు ఉండగా.. ఒక ఆశావర్కర్ అనారోగ్యం కారణంగా పని మానేసింది. ఆమె స్థానంలో మరొకరని నియమించే వెసులుబాటు లేక పోవడంతో ఇద్దరు ఆశావర్కర్లు ఆరువేల జనాభా వివరాలు తీసుకుంటున్నారు. ఏదైనా అనుకోని ఘటనలు జరిగితే మరింత ఒత్తిడి అవుతున్నట్లు ఆశావర్కర్లు వాపోతున్నారు. గ్రామంలో ఇద్దరే ఉండటంతో గ్రామంలోని కుటుంబాల ఆరోగ్య వివరాలు సేకరించడం కోసం ఒత్తిడికి లోనవుతున్నారు. రానున్నది వర్షాకాలం కావడంతో విషజ్వరాలు పెరిగే ప్రమాదం ఉందని ఓ వైపు విష జ్వరాలు, మరోవైపు అధిక జనాభా ఆరోగ్య వివరాల సేకరణ ఎన్ని ఇబ్బందులు తెస్తాయోనని అంటున్నారు. జనాభాకు అనుగుణంగా ఆశా వర్కర్లను నియమించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

### - ఆయూష్ శాఖ యోగా శిక్షకులు మద్దెల భరత్

రామాయంపేట : మానవ జీవితానికి యోగా పరిపూర్ణమైందని.. అందుకోసం ఆరోగ్యంగా ఉండడం కోసం ప్రతి ఒక్కరూ రోజుకు గంటనైనా యోగాసనాలు చేయాలని రామాయంపేట యోగా శిక్షకులు మద్దెల భరత్ పేర్కొన్నారు. ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని పట్టణంలోని ఇంటింటికి, దుకాణాదారుల వద్దకు వెళ్లి ఆయూష్ శాఖ ఆధ్వర్యంలో యోగా ఆసనాలపై అవగాహన కల్పించారు. యోగా చేయడం కోసం చిన్నారుల నుండి సుమారు 50 నుండి 60 ఏళ్ల వయస్సు వారు కూడా తమ ఆరోగ్యం కోసం ప్రతి రోజూ యోగాసనాలను చేయాలన్నారు. యోగా ఆరోగ్యానికి చాలా మంచిదన్నారు. బీపీ, షుగర్, కీళ్ల, కాళ్ల నొప్పులు తదితర వ్యాధులకు యోగా అసలైన వ్యాయామం అన్నారు. ఈ సందర్భంగా యోగా శిక్షకుడు భరత్‌ను పట్టణవాసులు అభినందించారు. దైనందిన జీవితంలో యోగాను ఉచితంగా నేర్పించడం గర్వకారణమని.. భరత్ సేవలను బొద్దుల సాగర్, స్వామి, వెంకటసాయి, సాయి, కృష్ణ, రాజు తదితరులు అభినందించారు.

## ప్రభుత్వ కాలేజీల్లోనే మెరుగైన విద్య.. ఇంటింటి ప్రచారంలో లెక్చరర్లు

రామాయంపేట : పదవ తరగతి పాసైన విద్యార్థులకు ప్రభుత్వ కళాశాలల్లోనే మెరుగైన విద్య లభిస్తుందని అందుకోసం ప్రతీ విద్యార్థి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే అడ్మిషన్ తీసుకోవాలని రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ మల్లేశం అన్నారు. ఆదివారం రామాయంపేట మండలంలోని కోనాపూర్, అక్కన్నపేట, డి



ధర్మారం తదితర గ్రామాలలో విద్యార్థుల ఇళ్ల వద్దకు తిరుగుతూ విద్యార్థులకు, వారి తల్లి తండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. విద్యార్థుల తల్లితండ్రులు కచ్చితంగా ప్రభుత్వ కళాశాలల్లోనే చేర్పించాలన్నారు. ప్రభుత్వ కళాశాలల్లోనైతే నాణ్యమైన విద్యతోపాటు ఫీజులు లేకుండా విద్య, మంచి అధ్యాపకులతో చదువు చెప్పబడుతుందన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బాబురావు, అశోక్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## మృగశిర కార్తెతో చేవెళ్లలో చేపలకు భలే డిమాండ్

చేవెళ్ల టౌన్: మృగశిర కార్తెలో చేపలు తింటే మంచిదని పెద్దలు చెబుతుంటారు. దీంతో మృగశిర కార్తె సందర్భంగా ఆదివారం నాడు చేవెళ్ల మండల కేంద్రంలో చేపల కొనుగోలు కోసం జనాలు పెద్దఎత్తున క్యూకట్టారు. మృగశిర కార్తె రోజు చేపల కూర తింటే శ్వాస సంబంధితమైన వ్యాధులు నియంత్రించడంతో పాటు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని నమ్మకం. ఉబ్బసం, ఆయాసం ఉన్నవారికి ఇవాళ చేపలు తినడం ఎంతో మంచిదని అంటారు. దీంతో చేపల మార్కెట్‌లో రద్దీ పెరిగింది. డిమాండ్ ఎక్కువ కావడంతో ఇవాళ చేపల ధరలను విపరీతంగా పెంచేశారు. చేపలు కిలో రూ.200 నుంచి 250 వరకు పెంచేశారు. మృగశిర కార్తె ప్రారంభంతో పాటు ఆదివారం కావడంతో చేపల ధరలతో పాటు చికెన్ ధరలకు కూడా రెక్కలొచ్చాయి. ఇవాళ కిలో చికెన్ రూ.300 కాగా, నాటు కోడి కిలో రూ.700 వరకు పలికింది.

## తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ.. సర్వదర్శనానికి 24 గంటల సమయం

తిరుమల : తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. వారాంతపు సెలువు దినంతోపాటు తెలుగు రాష్ట్రాల్లో వేసవి సెలవులు ముగింపు దశకు వస్తుండడంతో వేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తిరుమలకు చేరుకుంటున్నారు. దీంతో తిరుమలలో ఉన్న 31



కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయి శిలాతోరణం వరకు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 24 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 88,257 మంది భక్తులు దర్శించుకోగా 45,068 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల శ్రీవారి హుండీకి రూ.3.68 కోట్లు వచ్చాయని తెలిపారు.

# గిరి ప్రదక్షిణ లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం కొండ చుట్టూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వారి సతీమణి అనిత గిరిప్రదక్షిణ లో పాల్గొన్నారు. శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి



స్వాతి జన్మనక్షత్రం సందర్భంగా ఆదివారం ఉదయం యాదగిరిగుట్టలో గిరి ప్రదక్షిణ లో పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వాగతం పూర్ణకుంభం తో పలకగా దర్శనం అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామి ప్రసాదాన్ని అందజేశారు.కాగా ఈ గిరిప్రదక్షిణ లో వేల మంది పాల్గొన్నారు.

# ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు తరచుగా నిర్వహించుకోవాలి

**- మాజీ ఎంపీటీసీ,పూర్వ విద్యార్థులు : మాల్యాల సుజాత-శోభన్ దంపతులు**

**- 27 ఏళ్ల తర్వాత మిత్రుల అపూర్వ కలయిక**

**- నమిలికొండలో 1998-99 బ్యాచ్ ఎస్సెస్సీ విద్యార్థుల పూర్వ విద్యార్థి సమ్మేళనం**





కొడిమ్యాల, (ప్రశ్న న్యూస్) సుదీర్ఘంగా 27 ఏళ్ల విరామం తర్వాత 1998-99 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు మళ్లీ ఒకే వేదికపై కలుసుకొని మధుర స్మృతులను పంచుకున్నారు. ఆదివారం కొడిమ్యాల మండలం, నమిలికొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఉల్లాస వాతావరణంలో జరిగింది. పూర్వ విద్యార్థులు, స్థానిక మాజీ ఎంపీటీసీ మాల్యాల సుజాత-శోభన్ దంపతులు, వెంకట రమణ (ఆర్మీ ఉద్యోగి), వద్లూరి మధు ల ప్రత్యేక చొరవతో మిత్రులను ఒకచోట చేర్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి, కార్యక్రమాన్ని విజయవంతమయ్యేలా కృషి చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, స్థానిక మాజీ ఎంపీటీసీ మాల్యాల సుజాత-శోభన్ దంపతులు మాట్లాడుతూ "మనందరం ఇన్ని సంవత్సరాల తర్వాత మళ్లీ ఇలా కలుసుకోవడం ఎంతో హర్షదాయకం. ఈ రోజు ఎంతో స్ఫూర్తిదాయకం. పాత జ్ఞాపకాలను సజీవంగా గుర్తుచేసుకోవడమే కాకుండా, భవిష్యత్తులో కూడా ఇలాంటి సమ్మేళనాలను తరచూ నిర్వహించుకోవాలని ఆశిస్తున్నాము," అని అన్నారు.అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులు తిరుపతి రెడ్డి (సైన్స్), రఘుపతి రెడ్డి (ఇంగ్లీష్),అల్ల భక్ష (పిఈటీ), విజయ, సుచరిత, జ్యోతి లను శాలువాలతో సన్మానించారు. విద్యార్థులు పరస్పరంగా తమ యోగక్షేమాలు, కుటుంబాల వివరాలు పంచుకొని, పాత మధురమైన రోజులను గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో మహేష్, బాబు, దేవరాజు, సుజాత-శోభన్ (ఎంపీటీసీ), వెంకట రమణ, వద్లూరి మధు, హేమలత, మల్లీశ్వరి, స్వప్న తదితర పూర్వ విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి మెరిట్ స్కాలర్షిప్‌కి విద్యార్థినిల ఎంపిక హర్షణీయం

**- మర్రిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు : మాధవీలత**





వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ రూరల్ మండలం,మర్రిపల్లి పరిషత్ ఉన్నత పాఠశాలకి చెందిన విద్యార్థినులు టి. గంగాజల, డి. హంసిని జాతీయ స్థాయి మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ఇంటర్మీడియట్ పూర్తయ్యే వరకు ప్రతి సంవత్సరం రూ.12,000 చొప్పున ప్రభుత్వ ఆర్థిక సహాయం లభించనుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవీలత తెలిపారు.ఈ సందర్భంగా మాధవీలత మాట్లాడుతూ నేషనల్ స్కాలర్షిప్ కు హంసిని, గంగాజల విద్యార్థులు ఎంపిక కావడం హర్షణీయమని, ఇదే స్ఫూర్తితో మున్ముందు ఉన్నత విద్యను అభ్యసించాలని ఆకాంక్షించారు.విద్యార్థినులను అభినందించేందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, మాజీ సర్పంచ్ మల్లేశం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లావణ్య తదితరులు పాల్గొని విద్యార్థినిలను అభినందించారు.

# దేవరాజు పార్టీకి అందించిన సేవలు మరువలేము

**- బీఆర్ఎస్ పార్టీ పక్షాన మృతుని కుటుంబానికి రూ.30 వేలు ఆర్థికసాయం అందజేత**

**- మృతుని కుటుంబానికి పరామర్శ...! ప్రగాఢ సంతాపం..!!**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణానికి చెందిన వేములవాడ డివిజన్ ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు,బీఆర్ఎస్ పార్టీ 21వ వార్డు నాయకులు బత్తుల దేవరాజు ఇటీవల గుండెపోటుతో ఆకస్మాత్తుగా మృతి చెందారు. ఆయన మృతి పట్ల పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు దేవరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సంతాపాన్ని తెలిపి,రూ.30 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. దేవరాజు పార్టీ కోసం చేసిన సేవలు ఎనలేవని, ఆయన కుటుంబానికి పార్టీ తరఫున అన్ని విధాలుగా తోడ్పాటు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్లు సిరిగిరి రామ చందర్, నరాల శేఖర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న ఆర్బిఐ డిప్యూటీ గవర్నర్ రబి శంకర్



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ గవర్నర్ టి.రబి శంకర్ కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేశారు వారిని దేవస్థానం అధికారులు స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు.

# మహిళలను అసభ్యంగా మాట్లాడడం తగదు బొజ్జల రిషితా రెడ్డి



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) సనాతన సాంప్రదాయమైన మన భారతదేశంలో స్త్రీలను దేవతలుగా పూజిస్తారని అటువంటి స్త్రీలను ఆడబిడ్డలను గౌరవించే సంస్కృతి మనది.స్త్రీ మూర్తులను ఆరాధించే సమాజం మనది.ఇది మన సంప్రదాయం.మన భారతీయ జీవన విధానం. ముఖ్యంగా మన తెలుగు ప్రజల విషయానికి వస్తే ఆడబిడ్డను,అమ్మను ఎంతో ఆదరణతో చూస్తాం.అలాంటి మన రాష్ట్రంలో రాజకీయ కక్షతో,మీడియా విశ్లేషణల పేరుతో నిస్సిగ్గుగా ఏకంగా మన తల్లులు,చెల్లెళ్ళు పై దారుణ వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరం సాక్షి న్యూస్ ఛానల్ నందు ప్రముఖ విశ్లేషకుడు కృష్ణంరాజు కించపరిచే విధంగా మాట్లాడడం తగదని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ఆదివారం సాయంత్రం శ్రీకాళహస్తి పట్టణంలోని వన్ టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి పై చేసిన వాఖ్యల పై తెలుగు మహిళలతో కలిసి ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ గోపీ కు ఫిర్యాదు చేయడం జరిగింది. అనంతరం మీడియాతో ఆమె మాట్లాడుతూ దేశంలోనే ఏపీ రాజధాని, అమరావతిని ప్రతిష్టాత్మకంగా నిర్మించాలని ఆకాంక్షిస్తూ, మహిళా రైతులు తమ భూములను స్వచ్ఛందంగా ఎన్డీఏ ప్రభుత్వానికి అందచేసారని గుర్తు చేశారు.రాజధానికి భూములు త్యాగం చేసిన మహిళల పట్ల సాక్షి ఛానల్ చర్చ కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణంరాజు అసభ్యంగా,అగౌరవంగా అమరావతి ఒక వేశ్యల రాజధాని మాట్లాడడం చాలా బాధాకరమన్నారు. దీనికి వైసీపీ భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆమె హెచ్చరించారు. తల్లిని, చెల్లిని అగౌరపరిచేలా అ పార్టీ సోషల్ మీడియాలో, అలాగే పత్రిక మరియు ఛానెల్ నందు విచ్చలవిడిగా తప్పుడు కథనాలు వండి వార్చడం వల్లనే ఆ పార్టీని రాష్ట్రంలోని మహిళలందరూ వైకాపాను 11 సీట్లకే పరిమితం చేసి, బుద్ధి చెప్పారని మండిపడ్డారు. ఇంకా అదే తరహాలో ప్రవర్తిస్తే ఈసారి ఒక సీటు కూడా దక్కదని హెచ్చరించారు.మహిళలతో పెట్టుకుంటే మహిళల సత్తా ఏమిటో త్వరలోనే వైకాపా పార్టీకి,ఆ పార్టీ నాయకులకు చూపిస్తారని రిషిత రెడ్డి హెచ్చరించారు.

# రాజన్నాలయ ఉద్యోగి గుండి నర్సింహమూర్తి అకాల మరణం బాధాకరం

**- వేములవాడ రాజన్న ఆలయ ఉద్యోగుల ప్రగాఢ సానుభూతి**



వేములవాడ, (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో పర్యవేక్షకులుగా విధులు నిర్వహిస్తున్న గుండి నర్సింహమూర్తి అనారోగ్యంతో శనివారం రాత్రి కన్నుమూశారు. ఆయన అకాల మరణ వార్త ఆలయ ఉద్యోగుల వర్గాల్లో తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఈ సందర్భంగా రాజన్న ఆలయ పలువురు ఉద్యోగులు ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ2సందర్భంగా పలువురు ఆలయ ఉద్యోగులు మాట్లాడుతూ "నర్సింహమూర్తి ఎంతో వినయశీలుడు, మృదుభాషి.విధుల పట్ల అపారమైన నిబద్ధతతో పనిచేసే వ్యక్తి. భక్తులకు సౌహార్దపూర్వకంగా సేవలందించడంలో ఆయన ముందు నిలిచేవారు. ఆయన మరణం ద్వారా మేము ఒక మంచి సహోద్యోగిని, మంచి మిత్రుడిని కోల్పోయాం. ఇది మరపురాని లోటు" అని పేర్కొన్నారు. అంత్యక్రియలు ఆదివారం సాయంత్రం ఆయన స్వగ్రామం ధర్మపురిలో నిర్వహించగా పలువురు ఆలయ ఉద్యోగులు స్థానికులు అంత్యక్రియల్లో పాల్గొని ఆయనకు అంతిమ వీడ్కోలు పలికారు.

# సీసీ కెమెరాల మానిటరింగ్ పర్యవేక్షిస్తున్న ఈవో



యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) కొండపైన సిసి కెమెరాలను అన్ని చోట్ల ఏర్పాటు చేయించి మానిటరింగ్ సిస్టమ్ లో వాటి పని తీరును పరశీలన చేయుచున్న కార్యనిర్వాహనాదికారి వెంకట్రావు, సిబ్బంది.

# పోచమ్మ బోనాలకు హాజరైన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**- తడగొండ గ్రామంలో గ్రామస్తులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే**



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, తడగొండ గ్రామంలో ఆదివారం నిర్వహించిన పోచమ్మ తల్లి బోనాల ఉత్సవంలో చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, ఎమ్మెల్సీ కంటెస్టెడ్ నరేందర్ రెడ్డి, స్థానిక ప్రజలు,గ్రామ పెద్దలు,నాయకులతో కలిసి ఆయన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ "గ్రామ దేవతల పట్ల భక్తి భావం చూపిస్తూ అందరూ సమూహంగా ఉత్సవాలను నిర్వహించడం హర్షణీయం. పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రతీ కుటుంబం ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ చేరువయ్యేలా కృషి చేస్తున్నాం. ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్నాను," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పలువురు బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనాథల ఆశ్రయ దివ్వెగా మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ దంపతులు

**- "నేనున్నాను" అనే మాటకు జీవం పోసిన నేత**



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) ప్రపంచంలో అధికారం కోసం పరితపించే నేతలు ఎందరో.. కానీ, సేవా మార్గాన్ని జీవిత లక్ష్యంగా ఎంచుకొని నిరంతరం ముందుకు సాగేవారు మిత్రులలో అరుదు. అలాంటి అరుదైన నాయకుడిగా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారు. ఆయన జీవిత భాగస్వామి దీవెన సేవాకార్యక్రమాలకు తోడుగా నిలుస్తున్నారు. రాజకీయాల్లో ఉన్నా, లేకున్నా... సుస్థిరంగా కొనసాగుతున్న అనాథల పక్షపాతిగా ప్రజల్లో ఆదర్శంగా నిలుస్తున్న ఆయన. "నేనున్నాను" అన్న మాట ఇచ్చిన దగ్గరి నుంచి అనాథల కోసం ధృడంగా నిలిచారు. ఇటీవల, సమత అనే అనాధ యువతిని కుటుంబ సభ్యుడిగా స్వీకరించి, ఇంటిని నిర్మించి ఇచ్చారు. చదువులో ఉన్నత స్థాయికి తీసుకెళ్లి, వివాహ సమయంలో తన కూతురిగా భావించి అన్ని బాధ్యతలు తీసుకున్నారు. పెళ్లి సమయంలో ఆనందభాష్పాలతో సాగనంపిన దృశ్యం అందరినీ భావోద్వేగానికి గురిచేసింది. ఈరోజుల్లో ఈ తరుణంలో అలాంటి సేవాభావం కలిగిన నేతలు చాలా తక్కువ. ప్రతి పండుగనూ అనాథలతో కలిసి పండుగ జరుపుకోవడం, వారికి కొత్త బట్టలు అందించడం, వారి కోసం అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం సుంకె రవిశంకర్-దీవెన దంపతుల విశిష్టత. ఆకలిగలవారికి అన్నం పెట్టడం, పేదలకు గళం ఇవ్వడం ఆయన రాజకీయ సిద్ధాంతంగా మిగిలింది. అధికారపీఠం కోసం కాకుండా ప్రజల గుండెల్లో స్థానం కోసం ఆయన సాగుతున్న సేవాయాత్ర మిగిలిన రాజకీయ నేతలకు ఒక పాఠంగా నిలుస్తోంది. "సంకల్పం - సేవ - సత్యనిష్ఠ" అనే మూడు శక్తివంతమైన మూల్యాలతో ఆయన ప్రయాణం కొనసాగుతోంది. రాబోయే కాలంలో సుంకె రవిశంకర్ లాంటి సేవాభావ నాయకులు సమాజానికి అవసరం మరింత అవసరమని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.



# 'అఖండ 2' నుంచి బిగ్ అప్‌డేట్..
## టీజర్‌కి ముహూర్తం ఫిక్స్

నటసింహం నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్లో తెరకెక్కుతున్న సంచలన చిత్రం 'అఖండ 2'. అఖండ సినిమాకి సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. 'అఖండ' సృష్టించిన ప్రభంజనం తర్వాత, దాని సీక్వెల్ 'అఖండ 2' (అఖండ 2 – తాండవం) పై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఇప్పటికే ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాలో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించిన చిత్ర యూనిట్, ఇటీవలే జార్జియాలో కూడా షూటింగ్ కూడా కంప్లీట్ చేసుకున్నట్లు సమాచారం. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి టీజర్ అప్‌డేట్‌ను ప్రకటించారు మేకర్స్. ఈ సినిమా టీజర్‌ను జూన్ 09న సాయంత్రం 06.03 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు.

సంయుక్త మీనన్ కథానాయికగా నటిస్తుండగా, యంగ్ హీరో ఆది పినిశెట్టి విలన్ పాత్రలో కనిపించనున్నారు. బాలయ్య మరోసారి అఘోరి పాత్రలో ప్రేక్షకులను మెప్పించడానికి సిద్ధమవుతున్నారు. ఈ సినిమా 2025 సెప్టెంబర్ 25న దసరా కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.



# స్వేచ్ఛగా బతకడమే సక్సెస్

విషయంలో అయినా నా మనసుకు నచ్చిందే చేశాను. ఓ అభిమాని నా కోసం గుడి కట్టారని తెలిసి ఆశ్చర్యపోయా. నా మీద ఇంత ప్రేమ చూపిస్తున్నారా? అనుకున్నా. అతను తన ప్రేమను చూపించే తీరు మంచిదే అనిపించినా.. గుళ్లు కట్టి పూజలు చేసే పద్ధతిని మాత్రం ఎంకరేజ్ చేయను. ఆరోగ్యపరమైన సమస్యల రీత్యా కొంతకాలం వర్క్ నుంచి బ్రేక్ తీసుకున్నా. యాక్టింగ్‌ను ఎంతో మిస్ అయ్యా. నటన మర్చిపోయానేమో అనిపించింది. 'రక్త్ బ్రహ్మాండ్: ద బ్లడీ కింగ్‌డమ్' షూట్‌లోకి అడుగుపెట్టిన తొలిరోజు అంత సులువుగా అనిపించలేదు. ఒకసారి యాక్టింగ్‌లోకి దిగితే జీవితాంతం అది మనలో భాగం అవుతుందని అప్పుడు అర్థమైంది. జీవితంలో కొన్ని మంచిరోజులు, కొన్ని చెడ్డరోజులు ఉంటాయి. ఒకానొక స్టేజిలో లైఫ్‌లో ముందుకెళ్లలేనేమో అనిపించింది. వెనక్కి తిరిగి చూస్తే ఇంతదాకా వచ్చానా అనిపిస్తుంది. నటిగా నిలదొక్కుకోవడానికి వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆరాటపడేదాన్ని. ఈ క్రమంలో తొలినాళ్లలో కొన్ని నచ్చని కథలని కూడా ఎంచుకున్నా. ప్రస్తుతం కథల ఎంపికలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నా. విజయం కన్నా ఓటమి వల్లే ఎక్కువ విషయాలు నేర్చుకోవచ్చు. నా సినిమా తొలిసారి ఫ్లాప్ అయినప్పుడు కుమిలిపోయా. నేనొక ఫెయిల్యూర్‌ని అనుకున్నా. ఇన్నాళ్ల అనుభవంతో సక్సెస్ అంటే నా దృష్టిలో నిర్వచనం మారింది. స్వేచ్ఛగా జీవించడమే విజయం అని అర్థమైంది. ప్రస్తుతం నేను సక్సెస్‌లో లేనని చాలామంది అనుకుంటారు. కానీ, గతంతో పోలిస్తే ఇప్పుడే విజయవంతంగా రాణిస్తున్నా. 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్'తో నిర్మాతగా కొత్త ప్రయాణం ప్రారంభించా. కొత్త కథలు చెప్పాలి. కొత్త వారికి అవకాశం ఇవ్వాలన్నది 'ట్రాలాలా' ముఖ్య ఉద్దేశం. నటిగా స్టార్‌డమ్ వచ్చినా.. చిత్ర పరిశ్రమ కోసం ఏదో చేయాలనే ఆలోచన ఎప్పుడూ ఉండేది. అందుకే కాస్త విరామం తీసుకుని నిర్మాతగా మారాలని ఫిక్స్ అయ్యా. కెరీర్ ఆరంభంలోనే చాలా సక్సెస్‌లు చూశా. నేను నటించిన సినిమాలు వరుస విజయాలు అందుకున్నాయి. దాంతో అందరూ నన్ను 'గోల్డెన్ లెగ్ ఆఫ్ తెలుగు సినిమా' అని పిలిచేవారు. పోటీలో భాగమైపోయా. అభిమానుల వల్లే ఈ స్థాయికి వచ్చాను. అందుకే వాళ్లు ఎప్పుడైనా ఫొటోల కోసం అడిగితే నో చెప్పను. నాకిష్టమైన పనులతో కొత్త విషయాలు నేర్చుకుంటూ ముందుకుసాగుతున్నా.



# రాజమౌళి సినిమాలో.. మాధవన్

ప్రఖ్యాత దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి 'ఆర్ ఆర్ ఆర్' సినిమా విడుదలై మూడేళ్లు నిండి, నాలుగో యేడు నడుస్తున్నది. ప్రస్తుతం ఆయన మహేశ్‌బాబు కథానాయకుడిగా సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఇదో ట్రెజర్ హంట్ నేపథ్యంలో సాగే సాహసయాత్ర. ఈ చిత్రంలో మహేశ్‌కి జోడీగా ప్రియాంక చోప్రా నటిస్తున్నారు. మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ ఇందులో విలన్‌గా కనిపించనున్నారు.తాజా సమాచారం ప్రకారం ఈ ప్రాజెక్ట్‌లోకి మల్టీటాలెంటెడ్ యాక్టర్ మాధవన్ వచ్చి చేరారట. త్వరలోనే ఆయన ఈ సినిమా షూటింగ్‌లో జాయిన్ కానున్నారు. మరి ఇందులో మాధవన్ పోషించే పాత్ర ఏమిటి? అనేది తెలియాల్సివుంది. దాదాపు 600కోట్ల భారీ నిర్మాణ వ్యయంతో దుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్.నారాయణ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఎం.ఎం.కీరవాణి స్వరకర్త. ఈ చిత్రానికి మాటలు: దేవకట్టా.

# మనసుని తాకే మై లవ్..

ప్రతిష్టాత్మక మెగా సూపర్‌గుడ్ ఫిల్మ్స్ సమర్పణలో తెరకెక్కిన మ్యూజికల్ లవ్ ఆల్బమ్ 'మై లవ్'. కిశోర్ తేజా, సాత్విక జంటగా నటించిన ఈ సాంగ్‌ని ఎస్.కె.టి. ఎంటైర్టైన్మెంట్స్ పతాకంపై వాకాడ అప్పారావు నిర్మించారు. సురేష్ బనిశెట్టి రాసిన ఈ పాటను, క్రాంతి ఆచార్య స్వరపరచగా, కపిల్ కపిలన్ ఆలపించారు. మ్యూజికల్ లవర్స్‌ని మెస్మరైజ్ చేసేలా ఈ పాట ఉంటుందని, యువజంట కిశోర్ తేజా, సాత్విక స్క్రీన్ కెమిస్ట్రీ లవ్లీగా ఉంటుందని, రామ్‌రెడ్డి పన్నాల అద్భుతమైన కాన్సెప్ట్‌తో హార్ట్ టచ్చింగ్‌గా ఈ పాటను మలిచారని శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేకర్స్ తెలిపారు.



# ప్రేమ గమ్యం కాదు.. ఓ ప్రయాణం



'మ్యాడ్' ఫేమ్ అనంతిక సునీల్‌కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తున్న కవితాత్మక ప్రేమకథా చిత్రం '8 వసంతాలు'. ఫణీంద్ర నర్సెట్టి దర్శకుడు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తున్నది. ఈ నెల 20న ప్రేక్షకుల ముందుకురానుంది. శనివారం టీజర్‌ను విడుదల చేశారు. 'అతను పదాలను ప్రేమతో రాస్తే తడిసిన గులాబీ పువ్వుల్లా ఉంటాయి.

అదే కసితో రాస్తే పిన్ తీసేసిన గ్రెనేడ్‌లా ఉంటాయి' అనే వాయిస్ ఓవర్‌తో ఊటీ నేపథ్యంలో మొదలైన టీజర్ పొయెటిక్ ఫీల్‌తో ఆకట్టుకుంది.వర్షం, మంచు జడిలో తడిసిన ఊటీ ప్రాకృతిక సౌందర్యం తాలూకు విజువల్స్ కట్టిపడేసేలా ఉన్నాయి. 'ప్రేమ చేరుకోవడానికి ఓ గమ్యం కాదు. మనం చేయాల్సిన ప్రయాణం' అంటూ హార్ట్‌టచింగ్ మాటలతో టీజర్‌ను ముగించిన తీరు కథపై మరింత ఆసక్తిని పెంచింది.

ఈ వర్ష రుతువులో హృదయాల్ని స్పృశించే ప్రేమకథా చిత్రమని, చక్కటి కవితాత్మక భావాలతో ఆకట్టుకుంటుందని మేకర్స్ తెలిపారు. హను రెడ్డి, రవితేజ దుగ్గిరాల, సంజన తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, రచన–దర్శకత్వం: ఫణీంద్ర నర్సెట్టి.

# పూరి జగన్నాథ్ భవతీ భిక్షాందేహి?



సినిమాలకు భిన్నమైన పేర్లు పెట్టడంలో దిట్ట పూరీ జగన్నాథ్. తొలి సినిమా 'బద్రి' నుంచి చూసుకుంటే, దాదాపుగా ఆయన సినిమాల పేర్లన్నీ కొత్తగానే ఉంటాయి. ప్రస్తుతం విజయ్ సేతుపతి కథానాయకుడిగా ఆయన సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు ఎవరి ఊహలకూ అందని పేరుని అనుకుంటున్నారట పూరీ. వివరాల్లోకెళ్తే.. ఇది పానిండియా ప్రాజెక్ట్ కావడంతో.. 'బెగ్గర్' అనే పేరుని ముందు ఈ సినిమా కు టైటిల్‌గా అనుకున్నారట. అయితే.. ఆ టైటిల్‌కి విజయ్‌సేతుపతి అభ్యంతరం చెప్పారట.'బెగ్గర్' అనే టైటిల్ తెలుగులో అయితే ఓకే.. తమిళ ప్రేక్షకులు మాత్రం ఈ ఇంగ్లిష్ టైటిల్‌ని అంగీకరించరని ఆయన నిర్మొహమాటంగా చెప్పేశారట. పైగా 'పిచ్చైకారన్'(తెలుగులో 'బిచ్చగాడు') అనే సినిమా అక్కడ కూడా అఖండ విజయం అందుకున్న విషయం తెలిసిందే. అందుకే అదే అర్థం వచ్చేలా, అన్ని భాషలకూ సరిపోయేలా ఓ మంచి టైటిల్ అనుకోండని విజయ్ సేతుపతి సలహా ఇచ్చారట.దాంతో.. అన్ని భాషలకూ కలిసొచ్చేలా 'భవతీ భిక్షాందేహి..' అనే టైటిల్‌ని అనుకుంటున్నారట పూరీ. 'భవతీ భిక్షాందేహీ' అనేది సంస్కృత పదం కాబట్టి, ఏ భాషలోనూ సమస్య రాదని పూరీ ఆలోచన. మరి ఈ టైటిల్ ఖరారవుతుందా? లేదా? అసలు ఈ వార్తలో నిజం ఉందా? లేదా? ఈ ప్రశ్నలకు సమాధానం తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.

# తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా సునీల్ నారంగ్



తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా ప్రముఖ నిర్మాత సునీల్ నారంగ్ ఎన్నికయ్యారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో కొత్త పాలక మండలిని ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా రవీంద్ర గోపాల, ఉదయ్‌కుమార్ రెడ్డి, కార్యదర్శిగా శ్రీధర్ వివెల్, సంయుక్త కార్యదర్శిగా చంద్రశేఖర్ రావు, కోశాధికారిగా సత్యనారాయణ గౌడ్ ఎన్నికయ్యారు. వీరితో పాటు 15 మంది ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్‌ను ఎంపిక చేశారు.ఛాంబర్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఆనందంగా ఉందని, బాధ్యతాయుతంగా పనిచేసి పరిశ్రమ అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని సునీల్ నారంగ్ చెప్పారు. తెలుగు సినీరంగంలో ఓల్డెస్ట్ ఛాంబర్ ఇదేనని, ఇప్పుడు 80వ జనరల్ బాడీ మీటింగ్ జరిపామని కార్యదర్శి శ్రీధర్ వివెల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెమినీ కిరణ్, సురేష్‌బాబు, కె.ఎల్.దామోదరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.కార్యదర్శిగా ఎన్నికైనా శ్రీధర్ వి.ఎల్. మాట్లాడుతూ '2016 నుంచి పర్సంటేజీ సిస్టమ్ గురించి చాలా మీటింగ్స్ జరిగాయి. ప్రస్తుతం సింగిల్ స్క్రీన్స్ బంద్ అయిపోతున్నాయి. వాటిని రక్షించుకోవాలి. ఇక థియేటర్ల బంద్ గురించి మేమెప్పుడూ మాట్లాడలేదు. పర్సంటేజీ సిస్టమ్ అమలు చేయాలని ఫిల్మ్ ఛాంబర్‌ను కోరాం. మేము థియేటర్స్ బంద్ చేస్తున్నామని ఎవరికీ లెటర్లు కూడా ఇవ్వలేదు. ఇద్దరు దర్శకులు, ఇద్దరు నిర్మాతలు ఈ విషయంలో ఇష్యూ చేశారు. వారి పేర్లు భవిష్యత్తులో వెల్లడిస్తా. వాస్తవానికి పవన్‌కల్యాణ్ సినిమా వస్తున్నదని తెలిసి థియేటర్లని ఖాళీగా పెట్టుకున్నాం. ఈ నెల మొత్తం పోయింది. జనవరి నుంచి ఇప్పటివరకు సంక్రాంతికి వస్తున్నాం, మ్యాడ్ స్వేర్, కోర్ట్ ఈ మూడు చిత్రాలే హిట్ అయ్యాయి. ఈ మూడు సినిమాల మీదనే రెంట్ వర్కవుట్ అయింది. పరిస్థితి ఇలా ఉంటే.. అనవసరంగా సింగిల్ స్క్రీన్ థియేటర్లను బ్లేమ్ చేస్తున్నారు. ఈ రోజు హీరోలు రెండేళ్లకో సినిమా చేస్తున్నారు. రెమ్యునరేషన్స్ అమాంతం పెంచుతున్నారు. మొన్న ఓ డిజాస్టర్ సినిమా హీరోకు 13కోట్ల రెమ్యునరేషన్ ఇచ్చారు. ఆ సినిమాకు వరల్డ్‌వైడ్ 2,3 కోట్ల షేర్ కూడా రాలేదు. ఇక నుంచైనా పెద్ద హీరోలు సంవత్సరానికి రెండు సినిమాలు చేయాలని కోరుతున్నా' అన్నారు.

## మేడిగడ్డ ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి...

**- రక్షణ చర్యలు చేపట్టడం లో సర్కారు విఫలం**

**- మృతుల కుటుంబాలకు ఎక్స్గ్రేషియా చెల్లించాలి**

**- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



మంథని ( ప్రశ్న న్యూస్) మేడిగడ్డ ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మేడిగడ్డ బ్యారేజ్ వద్ద గల్లంతైన యువకుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మేడిగడ్డ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగానే పక్కన పెట్టిందని, అక్కడ వరద ప్రవాహం పెరుగుతుందని తెలిసినా కనీస అక్కడ ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే అభం శుభం తెలియని ఆరుగురు పిల్లలు ప్రాణాలు కోల్పోయారని, ఇందుకు ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఒక్కో బాధిత కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా అందించి అన్ని విధాల ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మేడిగడ్డ ప్రాజెక్టు వద్దకు పర్యాటకుల తాకిడి పెరిగే అవకాశం ఉందని, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా అక్కడ ప్రభుత్వం రక్షణ చర్యలు చేపట్టాలన్నారు.

# మంత్రి సోదరుడి కనుసన్నలోనే అక్రమ దందాలు..

**- చెరువు మట్టి తవ్వకాల్లో మంథని కి కొత్త రుల్సా**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**




మంథని ( ప్రశ్న న్యూస్) మంథని ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు సోదరుడి కనుసన్నల్లోనే అక్రమ దందాలు కొనసాగుతున్నాయని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. మంథనిలోని రాజగృహలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డబ్బు సంపాదనే లక్ష్యంగా మంత్రి సోదరుడు నియోజకవర్గంలో అక్రమ ఇసుక, మట్టి దందాలను ప్రోత్సహిస్తున్నారనీ అన్నారు.ఎన్నికల సమయంలో నోట్ల కట్టలతో వచ్చి ప్రజలను మభ్య పెట్టి ఓట్లు దండుకొని అధికారం చేజిక్కించుకోవడం.. అధికారంలోకి వచ్చిన ఇలా అక్రమ దందాలను ప్రోత్సహిస్తూ డబ్బు సంపాదనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారన్నారు. ఈ అక్రమ దందాలపై తాను ఆధారాలతో సహా ఎన్ని సార్లు రుజువు చేస్తున్నప్పటికీ ఎన్నికల సమయంలో నియోజకవర్గ ప్రజలు వాళ్లనే నమ్మడం నిజంగా బాధకరమన్నారు. మంథని ఎమ్మెల్యే, ఆయన సోదరుడి అన్యాయాలు, అక్రమాలను భయట పెడుతూ ప్రజల దృష్టికి తీసుకెళ్తామన్నారు. జిల్లా కేంద్రమైన పెద్దపల్లిలో మట్టి, ఇసుక తవ్వకాలను బంద్ చేస్తుంటే మంథనిలో మాత్రం కొత్త రూల్స్?? అమలు చేస్తున్నారన్నారన్నారు. మంథనిలోని రెడ్డి చెరువుల్లో 7 ఇటుక బట్టీల పేరిట మట్టి తీసేందుకు అనుమతులు తీసుకొని మంత్రి తన సామాజిక వర్గానికి చెందిన వారికి అప్పగించారని, చెరువులో 90 లారీల మట్టిని తీసేందుకు పర్మిషన్లు పొంది 11 రోజుల పాటు రాత్రి, పగలు అనే తేడా లేకుండా మట్టిని తరలించారని అన్నారు. 5303అనే ఒక్క నెంబర్పైన రెండు, మూడు ఇటుక బట్టీలకు మట్టి తీసుకెళు ్తన్నట్లు ఆర్డర్ కాపీ ఇచ్చారని, ఈ ఆర్డర్పై ఎవరి సంతకం ఉండాలి అనేది కూడా క్లారిటీ లేదన్నారు. జిల్లా మొత్తం ఒక రూల్ అయితే మంథనిలో మాత్రం కొత్త రూల్స్?? అమలు చేస్తున్నారన్నారు. దీనిపై సైతం తాము న్యాయపరంగా పోరాటం చేసేందుకు సిద్ధమవుతున్నామన్నారు. గత ఏడాది కూడ బిట్టుపల్లి చెరువులో కూడ ఇదే విధంగా మట్టి తవ్వకాలు చేపడితే తమ నాయకులు వెళ్లి అధికారులకు సమాచారం ఇచ్చినా కూడా ఎవరు పట్టించుకోలేదన్నారు. మంథని నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు, పోలీసులు మంత్రి కనుసనల్లో పని చేస్తున్నారని విమర్శించారు. అక్రమ దందాలను ప్రోత్సహించడమే తండ్రి ఆశయాల కోసం పని చేసినట్టా అని ఆయన ప్రశ్నించారు. మంత్రి, ఆయన సోదరుడు చేస్తున్న ఆగడాలన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని, వారికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారన్నారు. మంథని నియోజకవర్గంలో కొనసాగుతున్న అక్రమ దందాలను ఆరికట్టడటంతో పాటు ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందేందుకు నిరంతరం పోరాటం చేస్తున్నామన్నారు.

## చేపలను ఆహారంగా తీసుకోని ఆరోగ్యవంతులు జీవించండి

**తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర**




హనుమకొండ (ప్రశ్న న్యూస్) హనుమకొండలో మృగశిర కార్తె పురస్కరించుకొని సాంప్రదాయ మత్యకార గంగపుత్రులచే నూతనంగా ఏర్పాటు చెసిన కలిమి ఫిష్ కర్రీ పాయింట్ ను తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర సందర్శించిన సందర్భంగా మాట్లాడుచూ చేపల వేటే కులవృత్తిగా జీవనం కొనసాగిస్తున్న చేతి ధర్మేందర్ గంగపుత్ర కలిమి ఫిష్ కర్రీ పాయింట్ ఏర్పాటు చేయడం అభినందనీయమంటూ చేపలను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల చేపల్లో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్లు విటమిన్ డి ప్రోటీన్లు ఐరన్ జింక్ అయోడిన్ లవణాలు శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచుతున్నందున వరంగల్ మహ నగర ప్రజలు కలిమి ఫిష్ కర్రీ పాయింట్ లోని రుచికరమైన తాజా చేపల కూరలను కొనుగోలు చేసి పోషక విలువలతో కూడిన ఆరోగ్య వంతులుగా జీవించాలన్నారు ఇంకా ఈ కార్యక్రమములో ప్రముఖ చేపల వ్యాపారి దగ్గుల శంకర్ గంగపుత్ర తదితరులు పాల్గొన్నారు

## వేములవాడ అర్బన్ మండలంలో పర్యావరణ దినోత్సవం వేడుకలు

**- ఒక్కొక్క బీజేపీ కార్యకర్త ఐదు మొక్కలు నాటే కార్యక్రమం**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ అర్బన్ మండలం,గుర్రంవానిపల్లి గ్రామంలో పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని భాజపా నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఘనంగా నిర్వహించారు. కొలనూరి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ప్రతీ బీజేపీ కార్యకర్త కనీసం ఐదు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. పచ్చదనాన్ని పెంపొందిస్తూ, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం సాగింది.ఈ కార్యక్రమంలో గుర్రం లక్ష్మారెడ్డి, జ్వాల లక్ష్మారెడ్డి, ముత్యాల నాగరాజు, రంగు మహేష్, జంగిటి శ్రీను,దామోదర్ రెడ్డి, లక్ష్మీరాజం,ముత్యాల జ్యోష్ణ, చదువలా రేవతి, మామిండ్ల రాములు, తడక మల్ల రమణారెడ్డి, గుర్రం ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రకృతిని సంరక్షించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని ఈ సందర్భంగా సంజీవరెడ్డి పిలుపునిచ్చారు.

## అనుపురం పాఠశాల ఉపాధ్యాయుల విస్తృత ప్రచారం




వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ అర్బన్ మండలంలోని అనుపురం గ్రామంలో ఆదివారం "బడి బాట" కార్యక్రమం కింద విస్తృతప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. అనుపురం పాఠశాలలోని ఉపాధ్యాయులు గ్రామంలోని వీధి వీధి తిరుగుతూ బడి ఈడు పిల్లలు,5వ తరగతి పూర్తి చేసిన పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేరాలనే ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా వారు తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో అందుబాటులో ఉన్న అనేక మౌలిక సదుపాయాలను వివరించారు. ప్రతి సబ్జెక్టుకు ప్రత్యేక ఉపాధ్యాయులు, శారీరక విద్యా ఉపాధ్యాయులు (పిఈటీ), కంప్యూటర్ల సౌకర్యం, టీవీల ద్వారా ఆధునిక బోధన వంటి అవకాశాలను వివరించారు. అలాగే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన జరుగుతుందని, తక్కువ ఖర్చుతోనే మంచి భవిష్యత్తు రూపొందించుకోవచ్చని తెలిపారు.ఈ ప్రచార కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విఠల్, ఉపాధ్యాయులు రమేష్, మ మానువాడ శంకర్, లక్ష్మీ నారాయణ,గ్రామస్తులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బడిబాట ను విజయవంతం చెదాం చిత్తశుద్ధి తో ఉందాం

**జే.వీ.వీ నాయకుడు ప్రసాదరావు**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) ప్రొఫెసర్ జయశంకర్ పేరిట నడుపుతున్న బడిబాట కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రభుత్వం, అధికారులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, ప్రజలు ఉమ్మడిగా చిత్తశుద్ధితో కృషి చేయాలని స్థానిక జనవిజ్ఞాన వేదిక నాయకుడు, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు జే.వీ.వీ ప్రసాదరావు అన్నారు. గౌడవెల్లి సాకేత్ ప్రణామంలో నివసిస్తున్న ఆయన ఆదివారం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను నిలబెట్టడానికి అనేక సూచనలు చేశారు. దశాబ్దాలుగా ప్రభుత్వ పాఠశాలల్లో నమోదులు సరిగా లేవని, కొన్ని పాఠశాలలు మూతపడి కనుమరుగవుతుంటే ప్రైవేట్ పాఠశాలలు మాత్రం దినదినాభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఫలితంగా విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రుల ఆలోచనల్లో మార్పులు వస్తున్నాయని తెలిపారు. దీని ప్రభావం మానవ సంబంధాలపై కూడా పడుతుందని వివరించారు. భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంలో ప్రభుత్వానికి , సమాజానికి భాద్యత ఉండాలన్నారు. విద్యా విలువలు గ్రహించిన సామాన్య ప్రజలు ప్రభుత్వ పాఠశాలలను నిలబెట్టాలన్నారు. సుశిక్షితులు, నిష్ణాతులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నారని, ప్రైవేటు పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించి రూ.లక్షలు వెచ్చించే కంటే అస్తిత్వంలో ఉన్న ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని ప్రసాదరావు సూచించారు. ఇందుకు విద్యా శాఖ పాఠశాలల పునఃప్రారంభానికి ముందే టీచర్లను సన్నద్ధులను చేసి తల్లిదండ్రులలో నమ్మకం కలిగించే విధంగా కార్యక్రమాలు రూపొందించుకోవాలన్నారు. పిల్లలకు అందించే మధ్యాహ్న భోజనాన్ని మరింత పౌష్టికంగా అందించడంతోబాటు ఉదయం అల్పాహారం , సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలని సూచించారు. స్థానిక పాఠశాలల పిల్లల సంఖ్య పెంచడానికి స్థానిక సంస్థల ప్రతినిధులను, ప్రభుత్వ అధికారులను భాగస్వాములను చేయాలన్నారు.

## విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో అవస్థలు

**అంధకారంలో అయ్యోధ్య జంక్షన్ రోడ్డు**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని స్మశాన వాటిక నుండి అయోధ్య జంక్షన్ వరకు వీధిలైట్లు వెలగకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గత మున్సిపల్ పాలకవర్గం బీసీ స్మశాన వాటిక నుండి అయోధ్య జంక్షన్ వరకు రూ. 20 లక్షలతో సింగల్ హారం లైట్లను ఏర్పాటు చేశారు. అయితే గత కొంతకాలంగా స్మశాన వాటిక నుండి అయోధ్య జంక్షన్ వరకు వీధిలైట్లు వెలగకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. నిరంతరం రద్దీగా ఉండే ఈ రోడ్డు పక్కనే ఉన్న వీధిలైట్లు వెలగకపోవడం వలన అందాకారం నెలకొంది. దీనివల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ఈ విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అయోధ్య జంక్షన్ లో గల కొన్ని గోడాన్ లో పనిచేసే మహిళలు విధులను ముగించుకొని రాత్రి వేళలో ఇంటికి వెళ్లాలంటే జంకు తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇదే విధంగా అయోధ్య జంక్షన్ నుండి రైల్వే గేట్ మీదుగా కండ్లకోయ వెళ్లేదారిలో కూడా పరిస్థితి ఇదే విధంగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధికారులు స్పందించి తక్షణమే వీధి లైట్లకు మరమ్మత్తులు చేసి వెలుగులు నింపాలని స్థానికులు కోరుతున్నారు.

## ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతం



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలోని సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సాయి సదన్ లో ఉచిత ఆరోగ్య శిబిరం విజయవంతంగా జరిగింది. ఇందులో మహిళ ఆరోగ్య సూత్రాలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రభుత్వ వైద్యురాలు మౌనిక చక్కగా వివరించారు.మహిళలకు ఎదురయ్యే సమస్యలు అందుకు సంబంధించిన వ్యాధులు ఎలా సోకుతాయి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయంపై అందరికీ అవగతమయ్యేలా వివరించారు.అనంతరం మహిళలందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు అందించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎం సుమలత, ఆశ వర్కర్లు కళ్యాణి, సుజాత లు కార్యక్రమంలో పాల్గొన్నారు.వైద్య సేవలు అందించిన డాక్టర్ మౌనిక, వైద్య ఆరోగ్య సిబ్బందికి ఘనంగా సత్కరించడం జరిగింది. తర్వాత హారతి ప్రసాదం వంటివి నిర్వహించడం జరిగింది. ఇందులో మహిళలు(80) పురుషులు(10 )వైద్య చికిత్సలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం సత్యసాయి సేవా సమితి కన్వీనర్ శ్రీనివాస్ ప్రతినిధులు చిలుక శంకర్, జిల్లా యూత్ కో ఆర్డినేటర్ వినిత, బాల వికాస్ జిల్లా కో ఆర్డినేటర్ మంచికంటి శోభ, కృష్ణవేణి, మమత, నవనీత, రాజమని లు పాల్గొన్నారు.

## నిరుపేదలకు కూడు,గూడు కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- కాంగ్రెస్ పార్టీ వేములవాడ రూరల్ మండలాధ్యక్షులు**

**- వకులాభరణం శ్రీనివాస్**

**- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద ప్రజలకు కూడు,గూడు ఇబ్బంది లేకుండా చేయడమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ ఇళ్ల భూమిపూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన శ్రీనివాస్ , "ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులు వేగంగా నిర్మించుకోవాలి. ప్రభుత్వం ప్రతి ఇంటికి నాలుగు దశలలో ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తోంది. అధికారులను, మధ్యవర్తులను లేదా దళారులను సంప్రదించాల్సిన అవసరం లేదు. ఇంటి నిర్మాణ పురోగతిని బట్టి ప్రభుత్వ నిధులు పారదర్శకంగా విడుదల అవుతాయి. ఒక రూపాయి కూడా ఎవరికి ఇచ్చే పని లేదు," అని స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు కృషి చేసిన వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు నూకలమర్రి గ్రామానికి చెందిన లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, గ్రామ శాఖ అధ్యక్షులు పాలకుర్తి పరశురాములు, యూత్ కాంగ్రెస్ రూరల్ అధ్యక్షులు రోమాల ప్రవీణ్ కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పొత్తూరి నరసయ్య, రాజ్ నాయక్, పొట్ల మధు, కాంగ్రెస్ నాయకులు రోమాల ప్రశాంత్, బొడ్డు సుధీర్, సామల రజిని, జీవన్ నాయక్, మేడుదల శీను, లబ్ధిదారులు బొడ్డు లక్ష్మి, మెరుగు లత, మల్యాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహా స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు



యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) వేసవి సెలవులతో పాటు ఆదివారం సెలవు రోజు కావడంతో అధిక సంఖ్యలో స్వామి వారి ఆలయానికి భక్తులు తరలి వచ్చారు.ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి నెలకొంది.క్యూ లైన్లు భక్తులు బారులు తీరారు.దీంతో ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు మూడు



గంటలకు సమయం,ప్రత్యేక ప్రవేశ దర్శనానికి దాదాపు రెండు గంటల సమయం పట్టింది. ఆర్జిత సేవలు, నిత్యా పూజల్లో పాల్గొని భక్తులు మొక్కులు తీర్చుకుంటున్నారు.భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి.నిత్యా కల్యాణం,లడ్డు ప్రసాదం కౌంటర్లు,సత్యనారాయణ స్వామి వ్రత మండపం,కొండక్రింద కల్యాణ కట్ట,పుష్కరిణి,వాహనాల పార్కింగ్ వద్ద భక్తుల సందడి నెలకొంది. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయంలో శ్రీ స్వామివారి దర్శనానికి ఇంకా కొనసాగుతున్న భక్తుల రద్దీ భక్తులు ఆదివారం రోజు శ్రీ స్వామి వారిని లక్షకు పైన భక్తులు దర్శించుకున్నారని ఆలయ అధికారులు వెల్లడించారు.

# అప్పు పుట్టలే

# సగటు జీవికి తప్పని తిప్పలు

- కరోనా తర్వాత మారిన పరిస్థితులు
- బిల్లులు రాక లబోదిబోమంటున్న కాంట్రాక్టర్లు
- భూములున్నా రాని భరోసా
- కొందరి మోసాలతో అందరికి కష్టాలు
- ఆర్థిక మాంద్యంలో మార్కెట్
- పల్లెలు నమ్మకానికి పుట్టినిల్లు





**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** నమ్మకానికి పుట్టినిల్లు పల్లెలు.. పల్లెలు ఎంత స్వచమైనవో పల్లె మనుషులు అంతే స్వచ్ఛమైనవారు.. ఒక వంద రూపాయలు అప్పు తీసుకుంటే ఇచ్చిన వ్యక్తి కంటే తీసుకున్న వ్యక్తికే చెల్లించాలనే ఆరాటం ఉండేది.. లక్షల రూపాయలు కాగితాలు లేకుండా ఒక్క మాటతో చేతులు మారేవి.. కానీ ఇదంతా ఒకప్పటి మాట ఇప్పుడుపల్లె, పట్నం తేడా లేదు, ఎక్కడా అప్పు పుట్టడంలేదు. చేబదులూ అందడం లేదు. అవసరానికి డబ్బు సర్దుబాటు కానీ పరిస్థితుల్లో పేద, మధ్య తరగతి కుటుంబాల ఇబ్బందులు వర్ణణాతీతం. ఎవరిని కదిలించినా డబ్బు సమస్య కనిపిస్తోంది. గతంలో డబ్బులు అవసరం ఉందంటే ఎవరో ఒకరు సర్దుబాటు చేసేవారు. బంధువులు, స్నేహితులు చేబదులు ఇచ్చేవారు లేదంటే అప్పు అయినా పుట్టేది. వాటితో అవసరాలు తీర్చుకొని, డబ్బులు సర్దుబాటు కాగానే తిరిగి చెల్లించేవారు. ఫైనాన్స్ నిర్వాహకులు, వడ్డీ వ్యాపారులు, నమ్మకం ఉన్నవారికి అప్పులు ఇచ్చేవారు. అయితే ఇచ్చిన అప్పులు తిరిగి తీసుకునేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వస్తోంది. దీనికి తోడు మార్కెట్ లేకపోవడం, అప్పు తిరిగి చెల్లించేందుకు జాప్యం నెలకొనడంతో అప్పు పుట్టడం లేదమోనని సామాజిక వేత్తలు పేర్కొంటున్నారు. ఆరుగాలం సాగులో శ్రమించే రైతుల పరిస్థితి మరింత దారుణంగా మారింది. సాగుకు పెట్టుబడులు పెరగడం, దిగుబడులు తగ్గి కష్టానికి తగిన ఫలితం రాక తీవ్ర నిరాశలో రైతులు ఉన్నారు. స్వయం ఉపాధి కులవృత్తులను నమ్ముకుని, చిరువ్యాపారులు కుటుంబాలు సాకుతున్న వారంతా వ్యాపారాల్లో పోటీ పెరిగి ఆదాయం తగ్గడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంటి అద్దె, ఇతర అవసరాలు తీర్చుకోవడం పెను భారంగా మారింది. రోజు వారి కూలీల పరిస్థితి ఎంత కష్టించినా పొట్టకు బట్టకు అన్నట్లు ఉండటంతో పిల్లల చదువులు, పెళ్లిళ్లకు ఇలా ప్రతీపనికి అప్పులు చేయాల్సిన పరిస్థితి దాపురించింది.

### కొందరి తీరు... అందరికి శాపం

అప్పు తీసుకున్న వారు సకాలంలో చెల్లించకపోవడంతో వడ్డీ వ్యాపారం పూర్తిగా చతికిలపడింది. వడ్డీ వ్యాపారానికి ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకపోవడం, డబ్బుల కోసం నిలదీసే పరిస్థితి లేకపోవడంతో వడ్డీ వ్యాపారులు ఎక్కువ శాతం దెబ్బతిన్నారు. పోలీసులు అప్పు ఇచ్చిన వారిని ఇబ్బందుల పాలు చేసిన ఘటనలతో వడ్డీ వ్యాపారులు ఆ వ్యాపారాలను వదిలేశారు. ఇచ్చిన డబ్బులు రాక వడ్డీ వ్యాపారులు ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. దీంతో వడ్డీ వ్యాపారం పరిస్థితి కూడా అధ్వాన స్థితికి చేరింది. దీంతో కొందరి తీరు నిజాయితీపరులకు కూడా అప్పపుట్టని పరిస్థితి తీసుకువచ్చింది. ఇదిలా ఉండగా అప్పు ఇచ్చి, పుచ్చుకునే సమయంలో మధ్యవర్తులుగా ఉన్న వారి పరిస్థితి మరింత దారుణంగా మారింది. ఇద్దరి మధ్య నలిగిపోతున్నారు. అవసరం మేరకు తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో స్నేహితులు, బంధువుల మధ్య గొడవలు దారితీస్తున్నాయి. అవి కాస్తా బంధాలు తెగిపోయేలా చేస్తున్నాయి.

### మోసాలు తెస్తున్న తంటా...

నమ్మించి మోసం చేస్తున్న పలువురి తీరుతో సామాన్యులకు అప్పు పుట్టని పరిస్థితులు దాపురించాయి. నిజాయితీగా కడదామన్నా.. అత్యవసరమైనా అప్పు పుట్టడం లేదు. మండల వ్యాప్తంగా ఇతర రాష్ట్రాల వ్యాపారులు దుకాణాలు ఏర్పాటు చేసుకుని కొన్నేళ్ల పాటు స్థానికులతో సత్సంబందాలు ఏర్పాటుచేసుకుంటున్నారు. నమ్మించి రూ. కోట్ల అప్పుల తీసుకోవడం, తాకట్టు పెట్టుకుని డబ్బులు ఇవ్వడం, ఎక్కువ వడ్డీలిస్తామని డబ్బులు తీసుకుని ఆ తర్వాత ఉడాయించారు. ఇలాంటి ఘటనలు అప్పు ఇస్తే తిరిగి రావని, ఇక నుంచి అప్పులు ఎవరికీ ఇవ్వద్దని చాలామంది నిర్ణయానికొస్తున్నారు. దీంతో అప్పు పుట్టకుండా పోతోంది.

### కాంట్రాక్టర్ల లబోదిబో...

ప్రభుత్వ పనులు చేసి డబ్బు సంపాదించాలనుకున్న నాయకులు కొందరు సర్పంచ్, ఎంపీటీసీలు చేయకూడని అప్పులు చేసి అభివృద్ధి పనులు పూర్తి చేశారు. పనులు పూర్తయి ఏళ్లు గడుస్తున్నా
బిల్లు రాకపోవడంతో తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగి కాంట్రాక్టర్లు లబోదిబోమంటున్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో తాజా మాజీ ప్రజా ప్రతినిదుల్లో సర్పంచ్లు ఎక్కువ మంది రూ.15 నుంచి రూ.60 లక్షల వరకు పెట్టుబడులు పెట్టారు. అప్పులిచ్చిన వారు నిలదీస్తుండటంతో వారి భూములను విక్రయించి అప్పు చెల్లించిన దాఖలాలూ ఉన్నాయి. ప్రభుత్వ కాంట్రాక్టు పనులతో లాబాలు రాకపోగా కనీసం పెట్టుబడి డబ్బులు సకాలంలో రాక భూములు పోగొట్టుకుని ఆందోళన చెందుతున్నారు.

### కరోనా తర్వాత మారిన పరిస్థితులు..

దేశ వ్యాప్తంగా కరోనా మహమ్మారి వ్యాప్తి చెందిన తరవాత కేంద్రం లాక్డౌన్ విధించిన తరవాత అందరి తలరాతలు తలకిందులయ్యాయి. కోట్ల రూపాయల ఆదాయ మార్గాలు ఒక్కసారిగా నిలిచిపోవడం, దాచుకున్న కొన్ని డబ్బులను పొదుపుగా ఖర్చు చేయడం, స్థిర చర ఆస్తులు అమ్మకాలు పడిపోవడంతో మార్కెట్లో అప్పులు ఇచ్చే పరిస్థితి ఒక్కసారిగా ఆగిపోయింది. అప్పటికే అప్పులు తీసుకున్న వారు తిరిగి ఇవ్వకపోవడం, అనారోగ్యాలతో చాలా మంది చనిపోవడం ఆసుపత్రుల పాలవడంతో ఇచ్చిన వారు డబ్బులు వసూలు చేసుకునే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో ఇకపై ఎవరికి అప్పు ఇవ్వకూడదని అంతగా ఒక్కసారిగా వడ్డీ వ్యాపారాలు నిలిచిపోయాయి. భూములు కొనుగోలు చేసినా ఇటీవల కాలంలో రియల్ ఎస్టేట్ సైతం కుప్పకూడంతో అవసరానికి డబ్బులు వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో మార్కెట్ అంతా ఆర్థిక మాంద్యంతో
కొట్టుమిట్టాడుతోంది.

### భూములున్నా... రాని భరోసా

భూ క్రయవిక్రయాలతో ఎక్కువ లాభాలు గడించవచ్చన్న నమ్మకంతో సామాన్యులు అధిక వడ్డీకి అప్పులు తెచ్చి మరీ భూములు కొన్నారు. రియల్ ఎస్టేట్ రంగం బాగా నడుస్తుందని, శ్రమ లేకుండా త్వరగా ధనవంతులు కావచ్చన్న ఆలోచనతో అప్పులు చేసి అడ్డగోలుగా భూములు కొనిపెట్టుకున్నారు. ప్రస్తుతం రియల్ ఎస్టేట్ వ్యాపారం కుప్పకూలింది. రెండేళ్లుగా సరిగ్గా వ్యాపారంలో వృద్ధి లేకపోగా, కొనుగోళ్లు నిలిచి వారి ఆర్థిక పరిస్థితి ఆందోళకరంగా మారింది. అప్పులిచ్చిన వారి వేదింపులతో వారి పరిస్థితి మునిగిపోయే నావాలా మారింది. కోట్లు పెట్టి ఇళ్ల నిర్మాణాలు చేస్తే అవి ప్రస్తుతం విక్రయం కాక అప్పులకు వడ్డీలు చెల్లించలేక అవస్థలు పడుతున్నారు.

### తాకట్టే ఆధారం...

ఒకప్పుడు మాట మీద డబ్బులు వడ్డీకి ఇచ్చేవారు. బ్యాండ్ పేపర్లో, ఇతరత్రా కాగితాల మీదనే నమ్మకంతో వడ్డీ వ్యాపారం కొనసాగేది. ఇప్పుడు మార్కెట్ పరిస్థితులు, కొందరు తీరు సరిగా లేకపోవడంతో వ్యాపారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అప్పు ఇవ్వాలంటే ప్లాట్, భూములు, బంగారం తాకట్టు పెడితే గాని అప్పు పుట్టడం లేదు. అప్పు ఇచ్చే వారి పేరు మీద భూమి, ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయించుడు, బ్యాంకుల్లో బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టడం ద్వారానో అప్పులు తీసుకుంటున్నారు. తాకట్టు లేనిదే అప్పు దొరకని పరిస్థితి. బ్యాంకుల్లో ప్రతి రోజూ గోల్డ్లోన్ కోసం వందల మంది వరకు అప్పులు తీసుకుంటున్నట్లు బ్యాంకు అధికారులు తెలుపుతున్నారు

## మానవత్వం చాటుకున్న

## జర్నలిస్టు విశ్వసాయి



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి అమ్మవారి మొక్కు తీర్చుకోవడానికి మేడ్చల్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ విశ్వసాయి టీజీ 08 జడ్ 0014 అనే నంబర్ గల మేడ్చల్ పట్టణం నుంచి సికింద్రాబాద్ వెళ్లే బస్సులో వెళ్తున్న సమయంలో మేడ్చల్ పట్టణానికి చెందిన వ్యక్తికి సంబంధించిన సుమారు రూ.20వేలు విలువ గల మొబైల్ ఫోన్ బస్సులో దొరకడంతో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం మేడ్చల్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి సమాచారం ఇవ్వడంతో మేడ్చల్ పోలీసుల సహకారంతో మొబైల్ ఫోన్ యజమానిని పిలిచి సదరు వ్యక్తికి ఫోన్ ఏఎస్ఐ సమక్షంలో మొబైల్ ఫోన్ అందజేశారు.

## ఆస్తమా ఉచిత వైద్య శిబిరం



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మృగశిర కార్తి సందర్భంగా కండ్లకోయలోని సాయి గీత ఆశ్రమం లో నిర్వహించిన ఉచిత ఆస్తమా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో వేయి



మందికి పైగా ప్రజలు హాజరై ఉచిత ఆస్తమా మందును పొందారు. కామారెడ్డి, ఖమ్మం, మెదక్, సంగారెడ్డి, సిద్ధిపేట, నల్గొండ, మహబూబ్నగర్ లాంటి అనేక ప్రాంతాల నుండి ప్రజలు ఈ క్యాంప్కు వచ్చారు. అందరూ ఆనందంతో, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ సాయి గీత ఆశ్రమం భవిష్యత్తులో కూడా ఇంకా ఎక్కువ ఉచిత మెడికల్ క్యాంపులను నిర్వహించనుందని తెలిపారు.

# అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న చైన్ మెన్ లు

- సికింద్రాబాద్ సర్కిల్లో చైన్ మెన్ ల కనుసైగల్లో భారీగా అక్రమ నిర్మాణాలు
- చైన్ మెన్ లపై చర్యలు తీసుకోవడానికి జంకుతున్న డిప్యూటీ, జోనల్ కమిషనర్లు
- అక్రమ నిర్మాణాలను కట్టడి చేయడంలో జిహెచ్ఎంసి అధికారులు పూర్తిగా విఫలం





**తార్నాక (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల పరంపర కొనసాగుతుంది. ప్రజలు ఎన్ని ఫిర్యాదులు చేసినా అధికారులు మాత్రం అవినీతి చేయడంలో తగ్గేదే లేదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానికుల ఆరోపిస్తున్నారు. ఇక చైన్ మెన్లు ప్రతి అక్రమ నిర్మాణం వెనుక వాళ్లకు కావలసింది తీసుకొని మౌనం వహిస్తున్నారని అధికారులను సైతం తప్పుదోవ పట్టిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అక్రమ నిర్మాణాలను చేయించడమే డ్యూటీ గా పెట్టుకోవడం వెనుక ఉన్నత అధికారుల వైఫల్యం కారణమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించక ఏసీ గదులలో కూర్చుని కిందిస్థాయి అధికారులు సిబ్బంది అవినీతి అక్రమాలపై దృష్టి పెట్టకపోవడం ఫిర్యాదులు వచ్చిన వాళ్లపై చర్యలు తీసుకోకపోవడంతో జిహెచ్ఎంసి అంటేనే అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మార్చేశారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### మెట్టుగూడ డివిజన్ పరిధిలో..

మెట్టుగూడ డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు కొదవ లేకుండా పోయింది. తార్నాక విజయపురి కాలనీలో ఎలాంటి సెట్ బ్యాక్ లు చేయకుండా రోడ్డుకు స్థలం వదలకుండా అక్రమ అంతస్తులతో భారీ నిర్మాణం చేశారని పక్కింటి నెంబర్ 12%-5-%86/2 అక్రమ నిర్మాణాలు చేసుకుంటూ అధికారులకు లంచాలు ఇచ్చి మేనేజ్ చేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముందు ఎలివేషన్ పూర్తిచేసి రంగులు వేసి తర్వాత భవనం లోపట పనులు చేసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది తెలపడం జరుగుతుందని స్థానికులు మండిపడుతున్నారు. తార్నాక విజయపురి కాలనీలో అక్రమ నిర్మాణాల జోరు పెరిగిందని ఇక్కడ విధులు నిర్వహించే చైన్ మెన్ అన్ని రకాలుగా దండుకొని ఫిర్యాదులను పట్టించుకోకుండా అధికారులకు కొంత సమర్పించి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు చేసిన ఇన్చార్జి ఏసిపి ఉండడంతో అసలు చర్యలు తీసుకోవడం లేదని ఇదే అదనుగా చైన్ మెన్లు వసూళ్ల దందా చేస్తున్నారని ఒక్కొక్క చైన్ మెన్ కోట్లకు పడగలెత్తారని స్థానికులు మండిపడుతున్నారు.

### అక్రమ నిర్మాణాలను ప్రోసిస్తున్న చైన్ మెన్ లపై చర్యలు ఉండవా.?

చైన్ మెన్ అనే పోస్ట్ చాలా చిన్నది కానీ అవినీతి అక్రమాలు చేయడంలో వాళ్లకు వాళ్లే సాటి ఒక్కొక్క చైన్ మెన్ కోట్లు అక్రమ సంపాదన కలిగి ఉన్నాడు అనడంలో అతిశయోక్తి లేదు. అక్రమ నిర్మాణాలకు పూర్తిగా సహకరిస్తూ అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తూ వాళ్లకు కొత్త కొత్త సలహాలు ఇస్తూ అవినీతి అంటేనే మేమే అన్నట్లుగా తయారయ్యింది చైన్ మెన్ల వ్యవస్థ. అక్రమ అపార్ట్మెంట్లు కట్టే బిల్డర్లతో చేతులు కలిపి వాళ్లతో పార్టీలు చేసుకుని లంచాలు తీసుకొని వాళ్లు ఏ సమయంలో ఫోన్ చేసిన ఎత్తడం జరుగుతుందని అదే సాధారణ ప్రజలు రిపోర్టర్లు ఫోన్ చేస్తే అసలు ఎత్తరని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చైన్ మెన్ ల వసూళ్లకు అధికారులు కూడా మన చేతికి మట్టి అంటకుండా అక్రమ సొమ్ము వస్తుంది రేపు ఏమైనా ఏసీబీ అధికారుల దాడులు జరుగుతే కిందిస్థాయి ఉద్యోగులే కదా బుక్ అయ్యేది అనుకుంటూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు. దానితో సెక్షన్ ఆఫీసర్, ఏసీపీలు, డిప్యూటీ కమిషనర్లు భారీగా దండుకొని ఉన్నత అధికారులకు కూడా మామూలు ఇస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇలా అందరూ కలిసి అక్రమాలు చేయడంతో జిహెచ్ఎంసి పరిధిలో దాదాపు 30 వేలకు పైనే కోర్టు కేసులు పెండింగ్లో ఉన్నాయంటే జిహెచ్ఎంసిలో ఎంత భారీ స్థాయిలో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయో పాలకులకే తెలియాలి. పాలకులు విఫలం చెందవడం వల్లే జిహెచ్ఎంసి పూర్తిగా అవినీతి మాయమైందని ఏ శాఖలో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయో తెలుసుకొని ఆ శాఖ మంత్రి కఠినంగా వ్యవహరిస్తే తప్ప అవినీతిని కొంతవరకు కూడా కట్టడి చేయలేము. గత ప్రభుత్వం పెంచి పోషించిన అవినీతి అక్రమాలను రేవంత్ సర్కార్ కూడా పట్టించుకోకుండా ప్రోత్సహిస్తుందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ మున్సిపల్ శాఖలో భారీగా పెరిగిన అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకుంటారో లేదు వేచి చూడాలి.

## లాస్ ఏంజెల్స్‌లో ఏం జరుగుతోంది ?



**లాస్ ఏంజెల్స్ (ప్రశ్న న్యూస్):** అమెరికాలోని లాస్ ఏంజెల్స్‌లో ఉద్రిక్తత తలెత్తింది. అక్రమ వలసదారులను పట్టుకునేందుకు ఫెడరల్ ఐసీఈ (ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్) రైడ్స్ చేసింది. దీంతో నగరంలో భారీ నిరసనలు చెలరేగాయి. ఈ అల్లర్లను అదుపు చేయడానికి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2 వేల మంది నేషనల్ గార్డ్స్‌ను 60 రోజుల పాటు మోహరించారు. కాలిఫోర్నియా నాయకులు "శాంతిభద్రతలు కాపాడటంలో విఫలమయ్యారని ట్రంప్ ఆరోపించారు. శుక్రవారం లాస్ ఏంజెల్స్‌లో ఐసీఈ అధికారులు హోమ్ డిపో, గార్మెంట్ ఫ్యాక్టరీ, వేర్‌హౌస్‌లలో రైడ్స్ చేసి 44 మందిని అరెస్ట్ చేశారు. దీనికి వ్యతిరేకంగా వందల మంది నిరసనకారులు రోడ్లపైకి వచ్చారు. డౌన్‌టౌన్‌లోని ఫెడరల్ బిల్డింగ్ దగ్గర, పారామౌంట్‌లో హింసాత్మక నిరసనలు జరిగాయి. కొందరు నిరసనకారులు, కార్లకు నిప్పు పెట్టి, రాళ్లు, బాటిళ్లు, ఫైర్‌వర్క్స్ విసిరారు. పోలీసులు టియర్ గ్యాస్, ఫ్లాష్‌బ్యాంగ్ గ్రనేడ్‌లు, రబ్బర్ బుల్లెట్స్‌తో చెదరగొట్టారు. శనివారం సాయంత్రం నాటికి 100 మందికి పైగా అరెస్టు చేశారు. అందులో సర్వీస్ ఎంప్లాయీస్ యూనియన్ నేత డేవిడ్ హుయెర్టా కూడా ఉన్నారు, దీంతో నిరసనలు మరింత ఉధృతమయ్యాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ నిర్ణయాన్ని టైటిల్ 10 అథారిటీ కింద తీసుకున్నారు. దీని ద్వారా ఫెడరల్ ప్రభుత్వం నేషనల్ గార్డులను మొహరించే అవకాశముంది. హింస ఇలాగే కొనసాగితే క్యాంప్ పెండిల్‌టన్ నుంచి మెరైన్ కమాండోలను పంపుతామని రక్షణ మంత్రి పీట్ హెగ్‌సేత్ హెచ్చరించారు. కానీ, కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసమ్, లాస్ ఏంజెల్స్ మేయర్ కరెన్ బాస్ మాత్రం "అనవసరం, రెచ్చగొట్టే" చర్యగా విమర్శించారు. "మా పోలీసులు, షెరీఫ్ డిపార్ట్‌మెంట్ సమర్థంగా పనిచేస్తున్నాయి. ఈ గార్డ్స్ మోహరింపు కేవలం షో కోసమే" అని న్యూసమ్ అన్నారు. లాస్ ఏంజెల్స్ పోలీస్, షెరీఫ్ డిపార్ట్‌మెంట్‌లు ఫెడరల్ రైడ్స్‌లో పాల్గొనడం లేదని, కేవలం ట్రాఫిక్, క్రౌడ్ కంట్రోల్‌కే పరిమితమని స్పష్టం చేశాయి. ట్రంప్ రెండో టర్మ్‌లో ఇమ్మిగ్రేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను గట్టిగా అమలు చేస్తున్నారు. ఐసీఈ డేటా ప్రకారం, ఆయన పాలనలో మొదటి 100 రోజుల్లో 66,463 మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేసి, 65,682 మందిని డిపోర్ట్ చేశారు. రోజుకు 3,000 అరెస్టులు లక్ష్యంగా పెట్టుకున్నారు. లాస్ ఏంజెల్స్‌లో శుక్ర, శనివారాల్లో జరిగిన రైడ్స్‌లో 118 మంది అరెస్టయ్యారని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ తెలిపింది. ఈ రైడ్స్‌లో గ్యాంగ్ మెంబర్స్, డ్రగ్ ట్రాఫికర్లు, క్రిమినల్ రికార్డ్ ఉన్నవారూ ఉన్నారని ఐసీఈ చెప్పింది. అయితే, ఈ రైడ్స్‌లో కొందరు లీగల్ రెసిడెంట్స్ కూడా చిక్కుకున్నట్లు నిరసనకారులు ఆరోపిస్తున్నారు. లాస్ ఏంజెల్స్‌లో హిస్పానిక్, విదేశీయుల జనాభా ఎక్కువగా ఉండటం వల్ల ఈ రైడ్స్ స్థానికుల్లో భయాందోళనలు కలిగిస్తున్నాయి. ఇమ్మిగ్రెంట్ రైట్స్ గ్రూప్ చిర్లా (కోలిషన్ ఫర్ హ్యూమన్ ఇమ్మిగ్రెంట్ రైట్స్) నేత ఆంజెలికా సాలాస్, "మా కమ్యూనిటీని టార్గెట్ చేస్తున్నారు, కార్మికులు, తల్లిదండ్రులను భయపెడుతున్నారు" అని అన్నారు. ఆదివారం కూడా నిరసనలు కొనసాగే అవకాశం ఉందని, ఈ పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగా మారవచ్చని స్థానిక నిర్వాహకులు హెచ్చరిస్తున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588